జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 97 హైదరాబాద్, జూన్ 21 బుధవారం 2023 8 పేజీలు వెల : 5.00

### 57 ఏండ్లలో గుడి, బడిని పట్టించుకోలే..

# సాగునీటి గోస తీర్చలే..: కేటీఆర్



రాజన్న సిరిసిల్ల : ఎవడో వచ్చి నాలుగు స్పీచ్‌లు కొట్టంగానే, ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇవ్వగానే ఆగమాగం మాటలు మాట్లాడగానే మనం కూడా ఆగం కావొద్దు.. ఈ రాష్ట్రం ఎవరి వల్ల బాగు పడుతుందో ఆలోచించాలి అని రాష్ట్ర మంత్రి కేటీఆర్ సూచించారు. 57 ఏండ్లలో గుడిని, బడిని పట్టించుకోలేదు.. సాగునీటి గోస తీర్చలేదు కానీ.. ఇప్పుడు వచ్చి ఏదేదో మాట్లాడుతున్నారని ప్రతిపక్షాలపై కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎల్లారెడ్డిపేటలో రూ. 8.5 కోట్లతో అభివృద్ధి చేసిన విద్యా క్యాంపస్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

మనం ఖర్చు చేసే ప్రతి పైసాను సమగ్రంగా ఆలోచించి ఖర్చు పెట్టాలి అని కేటీఆర్ సూచించారు. ప్రజలకు అవసరమైన వాటిని తప్పకుండా చేయాలి. మా కంటే ముందున్న ప్రభుత్వాలు ఏం చేశాయి..? ఒక బడిని బాగు చేద్దామన్న ఆలోచన లేదు.. కానీ ఇప్పుడొచ్చి పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. బడిని, గుడిని పట్టించుకోలేదు. కరెంట్, సాగు నీళు ఇవ్వలేదు. ఎవడో చెప్పిండని కాదు.. మన ప్రణాళిక ప్రకారం పని చేయాలి. అయిన పనుల గురించి మాట్లాడటం లేదు. ఎంపీ బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్‌కు అర పైసానైనా సాయం చేసిండా..? ఒక్క నవోదయ పాఠశాలనైనా వచ్చిందా..? కస్తూర్బా కాలేజీ వచ్చిందా..? మెడికల్ కాలేజీ రాదు.. నర్సింగ్ కాలేజీ ఇవ్వరు. మళ్లీ సిగ్గు లేకుండా డిగ్రీ కాలేజీ ఇవ్వాలని మాట్లాడుతారని కేటీఆర్ ధ్వజమెత్తారు.

**బరాబర్ ఎల్లారెడ్డిపేటకు డిగ్రీ కాలేజీ వస్తది**

బరాబర్ ఎల్లారెడ్డిపేటకు డిగ్రీ కాలేజీ వస్తది అని కేటీఆర్ తేల్చిచెప్పారు. కానీ నువ్వేవడో ఆందోళన చేసినందుకు కాదు. ఎల్లారెడ్డిపేట ప్రజల మీద ప్రేమతోని కేసీఆర్ డిగ్రీ కాలేజీ ఇస్తారు. కార్లకు అడ్డపడటం, ధర్నాలు చేయడం కాదు.. చేతనైతే, దమ్ముంటే.. కేంద్రం నుంచి ఓ రెండు కాలేజీలు, ఓ రెండు పరిశ్రమలు తీసుకురావాలి. **(మిగతా 2లో..)**

# గతంలో కంటే బలంగా...

## అమెరికా, భారత్ సంబంధాలు : ప్రధాని

### అమెరికా కాంగ్రెస్‌లో కీలక ప్రసంగం చేయనున్న మోదీ



న్యూఢిల్లీ : భారత్ –అమెరికా మధ్య సంబంధాలు గతంలో కంటే మరింత బలంగా, దృఢంగా అయ్యాయని ప్రధాని మోడీ పేర్కొన్నారు. నాలుగు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం మొదటి సారి మంగళవారం ప్రధాని అమెరికాకు బయలుదేరారు. ఈ సందర్భంగా అమెరికా మీడియాతో మాట్లాడారు. ఇరు దేశాల మధ్య పెరుగుతున్న రక్షణ సహకారం తమ భాగస్వామ్యానికి ఓ మూల స్తంభం కానుందని, వాణిజ్యం, సాంకేతికత సహా ఇతరరంగాలకు సహకారం పెరగనుందని అన్నారు. భారతదేశం –అమెరికా మధ్య సంబంధాలు గతంలో కంటే బలోపేతమవడంతో పాటు ఇరు దేశాల అధ్యక్షుల మధ్య అపూర్వమైన విశ్వాసం పెరిగిందని అన్నారు. భారత్ ఏదేశాన్ని భర్తీ చేయాలని కోరుకోవడం లేదని, ఈ ప్రక్రియతో ప్రపంచంలో భారతదేశం సముచిత స్థానాన్ని పొందాలనుకుంటున్నట్లు ప్రధాని పేర్కొన్నారు. భారత దేశాన్ని అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత్‌ను సహజ నేతగా చిత్రీకరిస్తుందని, ఆ దేశాల ఆకాంక్షలను వినిపించేందుకు మార్గం కావాలని అన్నారు. బహుళ ధ్రువ ప్రపంచ క్రమంలో వాటిని మరింత విస్తృతంగా ప్రాతినిధ్యం వహించడానికి ఐరాస వంటి ప్రపంచ సంస్థలను సమగ్రంగా మార్చాలని ఆయన పిలుపునిచ్చారు. ఐరాస భద్రతా మండలిలో భారత్‌కు సభ్యత్వం కల్పించాలని ఆయన కోరుకున్నారు. ఈ పర్యటనలో అమెరికాతో సుమారు మూడు బిలియన్ డాలర్ల విలువ కలిగిన సాయుధ డ్రోన్ల కొనుగోలు ఒప్పందంపై ప్రకటన చేయనున్నారు. అమెరికాలో కాంగ్రెస్ సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని రెండో ప్రసంగం చేయనున్నారు. అలాగే అక్కడి పారిశ్రామిక వేత్తలు, భారతీయ నిపుణులతో భేటీ కానున్నారు. అనంతరం అమెరికా అధ్యక్షుడు బైడెన్ వైట్‌హౌస్‌లో ఇచ్చే విందులో పాల్గొననున్నారు. **(మిగతా 2లో..)**

# రేపు రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ప్రారంభించనున్న కేసీఆర్..



శంకర్‌పల్లి,: రంగారెడ్డి జిల్లాలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభం కానుంది. శంకర్‌పల్లి మండలం కొండకల్ గ్రామంలో నిర్మించిన ప్రైవేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీని సీఎం కేసీఆర్ 22న గురువారం ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో ఆయన శంకర్‌పల్లి మండలంలో పర్యటించనున్నట్టు తెలుస్తోంది. అంతేకాకుండా.. సంగారెడ్డి జిల్లాలోని రామచంద్రపురం మండల పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభించి, లబ్ధిదారులకు ఇంటి తాళాలు ఇవ్వనున్నట్టు సమాచారం.ఆ తర్వాత పటాన్ చెరులోని ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేయనున్నట్టు తెలుస్తోంది. ఇక.. ఆయా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కార్యక్రమాలకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు సీఎం పర్యటించే అన్ని ప్రదేశాలను పరిశీలించారు. ఆయా ప్రదేశాల్లో ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. తగు ఏర్పట్లపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# 25న ఢిల్లీకి పొంగులేటి, జూపల్లి..!

### పొంగులేటి జూపల్లి లను నేడు అధికారికంగా ఆహ్వానం పలకనున్న టి పి సి సి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి



హైదరాబాద్ : మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావులు కాంగ్రెస్‌లో చేరేందుకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 25న ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో వీరు హస్తం కండువా కప్పుకోనున్నారు. బుధవారం దీనిపై పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేయనున్నారు. అలాగే బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇంటికి రేవంత్ వెళ్లనున్నారు. కాగా పొంగులేటి, జూపల్లిలు కాంగ్రెస్‌లో చేరిన తర్వాత ఖమ్మం, మహబూబ్ నగర్‌లలో బహిరంగ సభలు నిర్వహించాలనే యోచనలో కాంగ్రెస్ ఉన్నట్టుగా తెలుస్తోంది. ఆ సభల్లోనే నేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్టుగా సమాచారం. ఇక, ఇప్పటికే జూపల్లి కృష్ణారావు తెలంగాణ కాంగ్రెస్ నేతలతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్న సంగతి విదితమే. శుక్రవారం కాంగ్రెస్ నేత సంపత్ జూపల్లి కృష్ణారావుతో ప్రత్యేకంగా సమావేశమై ఆయనను పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ఇక, రాహుల్ గాంధీతో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జూమ్ కాల్ ద్వారా మాట్లాడినట్టుగా తెలుస్తోంది. జూమ్ మీటింగ్‌లో పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ జూమ్ సమావేశం తర్వాత పొంగులేటి శ్రీనివాస్ కాంగ్రెస్‌లో చేరికపై స్పష్టత వచ్చిందనే ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ గూటికి పొంగులేటిని తీసుకు రావడంతో కర్ణాటక డిప్యూటీ సిఎం, కెపిసిసి చీఫ్ డికె శివకుమార్ కూడా కీలక భూమిక పోషించారనే ప్రచారం సాగుతుంది.

# కృష్ణా నది జలాల్లో తెలంగాణ వాటా 9 ఏళ్లలో ఎందుకు తేల్చలేదు : భట్టి



నల్గొండ: సీఎం కేసీఆర్ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వంపై సీఎల్పీ నేత భట్టి విక్రమార్క విమర్శల దాడిని కొనసాగిస్తున్నారు. కేంద్ర విచారణ సంస్థల నుంచి కుటుంబాన్ని కాపాడుకునేందుకే సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారనీ భట్టి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడమే లక్ష్యంగా విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నల్గొండ జిల్లాలో కొనసాగుతోంది. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను లక్ష్యంగా చేసుకొని భట్టి విమర్శలు ఎక్కుపెడుతున్నారు. కృష్ణా నది జలాల్లో తెలంగాణ వాటా 9 ఏళ్లలో ఎందుకు తేల్చలేదనీ, ఎక్కడ, ఎందుకు లాలూచీ పడ్డారో కేసీఆర్ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కుటుంబ ప్రయోజనాల కోసమే లొంగిపోయి లాలూచీ పడడం వల్లే కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను అడగలేక పోయారనీ ఆయన విమర్శించారు. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తానన్న కేసీఆర్ మాటలను జనం నమ్మే స్థితిలో లేరని ఆయన విమర్శించారు. BRSను శంకరగిరి మాన్యాలకో, బంగాళా ఖాతంలోనో పడేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారనీ ఆయన అన్నారు. అభద్రతతోనే బీ.ఆర్.ఎస్ మళ్ళీ అధికారంలోకి వస్తామని కేసీఆర్ సభల్లో చెప్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు గోడ దూకేందుకు సిద్ధమవుతున్నారని, వారికి సీఎం కేసీఆర్ అడ్డుకట్ట వేసేందుకు యత్నిస్తున్నారని భట్టి చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు కృష్ణా జలాలు రాకుండా అడ్డుకున్నది బీఆర్ఎస్ నేతలేనని ఆయన విమర్శించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధిపై గుత్తా, సుఖేందర్ రెడ్డి మంత్రి జగదీష్ రెడ్డిలకు సోయలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇందిరమ్మ రాజ్యం రావడం ఖాయమని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు.

# దశాబ్ది ఉత్సవాల ముగింపు రోజున ట్యాంక్‌బండ్‌పై 750 డ్రోన్‌లతో భారీ డ్రోన్ షో :మంత్రి తలసాని



హైదరాబాద్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపును ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. ముగింపురోజున ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ట్యాంక్‌బండ్‌పై 750 డ్రోన్‌లతో భారీ డ్రోన్ షో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం అంబేద్కర్ విగ్రహం వద్ద హోంమంత్రి మహమూద్ అలీ మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి, డీజీపీ అంజనీ కుమార్, ఆర్ అండ్ బీ కార్యదర్శి శ్రీనివాసరాజు లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ 22 వ తేదీన నగరంలోని అన్ని నియోజకవర్గాల నుంచి అంబేద్కర్ విగ్రహం వద్దకు బైక్ ర్యాలీ చేరుకుంటుందని వెల్లడించారు. అనంతరం వేలాదిమంది కళాకారులు నృత్యాలు, డప్పు చప్పుళ్లు, వివిధ వేషధారణలతో అమరవీరుల స్మారక కేంద్రం వరకు ర్యాలీ చేరుకుంటుందన్నారు. అనంతరం స్మారక కేంద్రాన్ని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రారంభించి సభలో ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా గడిచిన 9 సంవత్సరాలలో ప్రభుత్వం సాధించిన విజయాలు, అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించే విధంగా డ్రోన్ షో ఉంటుందని చెప్పారు. ఆరోజు సాయంత్రం ట్యాంక్ బండ్ పై రాకపోకలు నిలిపివేస్తున్నామని వివరించారు. మంత్రి వెంట కలెక్టర్ అమయ్ కుమార్, సమాచార శాఖ కమిషనర్ అశోక్ రెడ్డి, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ హరికృష్ణ, పలువురు డీసీపీలు, ఏసీపీలు పాల్గొన్నారు.



# సాగునీటి గోస తీర్చలే..: కేటీఆర్

సిరిసిల్ల నేతన్నల కోసం ఒక మెగా పవర్‌లూమ్ క్లస్టర్ తీసుకురావాలి. కరీంనగర్‌లో ఒక ట్రిపుల్ ఐటీ తీసుకురా..? అలా విద్యలో పోటీ పడాలని బీజేపీ నేతలకు కేటీఆర్ సవాల్ విసిరారు.

**పలకతో వచ్చి.. పట్టాతో వెళ్లాలి..**

పలకతో వచ్చి పట్టాతో వెళ్లాలనే ఉద్దేశంతో గంభీరావుపేటలో కేజీ టు పీజీ క్యాంపస్ ఏర్పాటు చేశాం అని కేటీఆర్ గుర్తు చేశారు. 3 దశల్లో 510 ప్రభుత్వ పాఠశాలల్లో 12 మౌలిక సదుపాయాల, వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. రాజన్న సిరిసిల్ల పరిధిలో %--% 60 పాఠశాలల్లో 22 వేల మంది విద్యార్థులకు కంప్యూటర్ చాంప్స్ పేరుతో బేసిక్ కంప్యూటర్ పరిజ్ఞానం అందిస్తున్నాం అని తెలిపారు. రాష్ట్రంలోని 26 వేల ప్రభుత్వ పాఠశాలలను టీ ఫైబర్‌తో అనుసంధానం చేయనున్నామని చెప్పారు.

**అనేక అంశాల్లో సిరిసిల్ల నంబర్ వన్**

సిరిసిల్ల ఇప్పటికే అనేక అంశాల్లో దేశంలోనే ముందుంది అని కేటీఆర్ తెలిపారు. దేశంలో విద్య విషయంలో బెస్ట్ స్కూల్ ఎక్కడా ఉన్నాయంటే సిరిసిల్ల అనే పేరు రావాలన్నారు. పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మానవ సంబంధాలు, జీవ కారుణ్య%శీ%పై అవగాహన పెంపొందించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్‌పై శిక్షణ ఇస్తామన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదులో మండలాలు, ప్రజా ప్రతినిధులు పోటీ పడాలి. రాజన్న సిరిసిల్ల జిల్లాను విద్యా ప్రమాణాలలో దేశంలోనే ఆదర్శంగా నిలపాలని కేటీఆర్ సూచించారు.

# చేవెళ్లలో ఘనంగా విద్యా దినోత్సవం








చేవెళ్ల జూన్ 20, (ప్రజాపాలన):తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో వీరయ్య గార్డెన్ లో విద్యా దినోత్సవాన్ని మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు యాదయ్య పాల్గొన్నారు. మండల కేంద్రంలో ఉన్న వివిధ పాఠశాల విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల విద్యార్థులు ఆట పాటలతో నృత్యాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...విద్య ద్వారానే వికాసం అని నమ్మిన విద్యాపారంగతుడు సిఎం కేసిఆర్ అని అన్నారు. తెలంగాణలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అనేక గురుకులాలు ఏర్పాటుచేసి 10/10, నాణ్యమైన విద్యను పేదలకు అందుబాటులోకి తెచ్చారు. విదేశీ విద్యకు 20 లక్షల రూపాయలు ఇస్తున్నారు. జిల్లాకో మెడికల్ కాలేజీ తెచ్చారు. మన ఊరు మన బడి ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు వన్నె తెచ్చారు. అంతర్జాతీయంగా తెలంగాణ బిడ్డలు ఎవరికీ తీసిపోవద్దని అంతటా ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టారు. దశాబ్ది ఉత్సవాలను చిరస్మరణీయం చేసేందుకు 10వేల గ్రంథాలయాలను, 1600 డిజిటల్ క్లాస్ రూమ్స్ ను ప్రారంభించుకున్నామని తెలిపారు. విద్యార్థులలో ఆర్ట్ ప్రతిభను లోకానికి చాటేందుకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించనున్నారు. విద్యకు పట్టం గట్టిన వికాస ఉత్సవం ఇది. అందుకే చేసుకుందాం విద్యా దినోత్సవ సంబరం అనీ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి సీఎం కేసీఆర్ పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో 1043 గురుకులాల ను ప్రారంభించి రాష్ట్రాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కుతుందని అన్నారు. సంక్షేమ హాస్టల్లో,గురుకులాల్లో సన్న బియ్యం, నాణ్యతమైన ఆహారం అందిస్తున్న అని అన్నారు. అలాగే విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో గురుకులాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ అందిస్తున్నారని తెలిపారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో అనేక మౌలిక వసతులను కల్పించిందని తెలిపారు. పేద విద్యార్థులకు విద్యా విధానంలో ఎన్నో పథకాలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి, జడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి, మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, ఏఎంసీ వైస్ చైర్మన్ నర్సింలు, ఏఎంసి డైరెక్టర్లు ఫయాజుద్దీన్,మహేష్,వెంకటేష్, పామేన సర్పంచ్ మల్ రెడ్డి, కందావాడ సర్పంచ్ అరుంధతి సాయి రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ గని, శేరి రాజు, రఘు,యాదయ్య ఎంపీడీవో రాజ్ కుమార్ ఎమ్మార్వో శ్రీనివాసులు ఆర్ ఐ రాజేష్ వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్ లు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో విజయవంతంగా

## మన ఊరు -మనబడి: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్




మంచిర్యాల బ్యూరో, జూన్ 20, ప్రజాపాలన :ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి మౌళిక సదుపాయాల నడుమ నాణ్యమైన విద్య అందించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు – మన బడి కార్యక్రమం లో పనులు విజయవంతం గా పూర్తి చేసుకున్నామని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళ వారం విద్యా దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఎఫ్.సి.ఎ. ఫంక్షన్హాల్లో ఏర్పాటు చేసిన వేడుకలకు ప్రభుత్వ విప్ బాల్క సుమన్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి. గౌతమి, మంచిర్యాల శాసనస భ్యులు నడిపెల్లి దివాకర్ రావుతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతలో జిల్లాలో 248 పాఠశాలలను ఎంపిక చేసి 12 విభాగాలలో 90 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, తరగతి గదులు, త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలు, వంటశాల, భోజనశాల, ప్రహారీగోడ, చాకో బోర్డ్, పెయింటింగ్ ఇతర పనులు చేపట్టడం జరిగిందని, మిగిలిన 748 పాఠశాలలను దాదాపు 245 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 50 వేల 38 మంది విద్యార్థినీ, చదువుకుంటున్నారని, ఒకరికి రెండు ఏకరూప దుస్తుల జత చొప్పున వీరందరికీ 1 లక్షా 64 వేల ఏకరూప దుస్తులు, 3 లక్షల 34 ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు నోట్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మన మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులలో భాగంగా చేసిన డిజిటల్ తరగతులను ప్రారంభించడం జరిగిందని, పిల్లలకు పోషక విలువలు గల ఆహారాన్ని అందించేందుకు పాఠశాలల్లో రాగి జావ అందించడం జరుగుతుందని, మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 74 వేల 171 మందికి అందించడం జరుగుతుందని, వంట చేసే వారికి వేతనాన్ని 1 వేయి రూపాయల నుండి 3 వేల రూపాయలకు పెంచి అందించడం జరుగుతుందని తెలిపారు. దేశాభివృద్ధికి బాలికా విద్య అవసరమని, ఈ క్రమంలో జిల్లాలో 18 కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాల ద్వారా 3 వేల 500 మంది బాలికలకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను సన్మానించడంతో పాటు ట్యాబ్లను పంపిణీ చేశారు. తొలిమెట్టు ఎగ్జిబిషన్ అందరినీ అలరించింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రతి తెలంగాణ బిడ్డ తన వంతు పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే తగిన మూల్యం చెల్లిస్తారు

## పోలీసుల తీరుపై మండిపడ్డ బెన్వల్ సంజయ్

## 20వేల కోట్ల అప్పుల్లో సింగరేణి ని నెట్టిశారు

## బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఎంవి. గుణ



మంచిర్యాల బ్యూరో, జూన్ 20, ప్రజాపాలన: కేకె 5 భూగర్భ గని విస్తరణ,శ్రావన్ పల్లి లో ఉపరితల గని ఏర్పాటు కు లో తలెత్తే పలు సమస్యల పై అభిప్రాయాలు చెప్పడానికి వెళ్తే నిరంకుశంగా వ్యవహరిన పోలీసులు తనునుఅరెస్టు చేసి పోలీసు స్టేషన్ లో పెట్టారని ఎమ్మెల్యే బాల్క సుమన్ పోలీసులతో కలిసి అప్రజాస్వామికం గా వ్యవహరించారని తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు బెన్వల్ సంజయ్ అన్నారు. పోలీసులు వ్యవహరించిన తీరు పట్ల ఆయన మండిపడ్డారు. తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే తగిన మూల్యం చెల్లిస్తారని హెచ్చరించారు. మంగళవారం కళ్యాణీ ఖని 5 గని విస్తరణ , శ్రావన్ పల్లి లో ఉపరితల గని ఏర్పాటు కోసం సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ కోసం మందమర్రి పట్టణంలో సిఐఎస్ఎఫ్ బ్యారెక్స్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సింగరేణి అధికారులు, పర్యావరణ శాఖ అధికారులు, కార్మిక సంఘాల నాయకుల తోపాటు ముంపు ప్రాంతాల్లో నివసించే ప్రజలు హాజరయ్యారు. ఈ సమావేశంలో తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం కోసం వెళ్ళిన టిడిపి నాయకుడు బి. సంజయ్ , జిల్లా నాయకులు వాసాల సంపత్‌లను అడ్డుకున్న పోలీసులు వారిని అక్రమంగా అరెస్ట్ చేసి కాసిపేట పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ బాల్క సుమన్ అభిప్రాయం మాత్రమే ప్రజా అభిప్రాయం అనుకుని తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇది కేవలం ఓపెన్ కాస్ట్ చేయడం కోసమే జరుగుతున్న నిర్బంధ ప్రజాభిప్రాయ సేకరణ అని మండిపడ్డారు. దీనికి స్థానిక ఎమ్మెల్యే బాల్క సుమన్ , టీబీజీకేఎస్ నాయకులు. కెసిఆర్ కు తొత్తుగా మారిన వామపక్ష పార్టీలు, జాతీయ సంఘాలు రానున్న రోజుల్లో సింగరేణి గుర్తింపు ఎన్నికలలో తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

**బాల్క సుమన్ కు సింగరేణి పై అవగాహన లేదు**

స్థానికేతరుడైన ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కు సింగరేణి పై అవగాహన లేదని బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఎంవి గుణ విమర్శించారు. కళ్యాణీ ఖని 5 గని విస్తరణ , శ్రావన్ పల్లి లో ఉపరితల గని ఏర్పాటు కోసం సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ పై తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి వచ్చిన ఆయనను పోలీసులు అడ్డుకోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. సింగరేణి ప్రాంతాన్ని అభివృద్ధి కి వినియోగించే డియంఎస్టీ నిధులను రాష్ట్ర ఖజానాకు వంపాడని విమర్శించారు. మందమర్రి లో మూడు భూగర్భ గనులు తెచ్చి సింగరేణి లో 11,600 మందికి కొత్త ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన కేసిఆర్ ఇప్పటి వరకు ఒక్క కొత్త బొగ్గు గని కూడా ప్రారంభించలేదని విమర్శించారు. అంతే కాకుండా లాభాల్లో ఉన్న సింగరేణి నుంచి 20వేల కోట్ల అప్పుల లో నెట్టివేసి సింగరేణి చరిత్ర తిరగరాశారని విమర్శించారు. ఇప్పటి వరకు దుబ్బగూడ భూ నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించలేదని అన్నారు.

# యువతి యువకులను గ్రంథాలయాలకు వచ్చే విధంగా కృషి చేయాలి

**గ్రంథాలయ ప్రారంభోత్సవంలో జిల్లా అదనపు కలెక్టర్ మొగిలి స్నేహలత**





బోనకల్, జూన్ 20 ప్రజాపాలన ప్రతినిధి: గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలని వీటిని నిరుద్యోగ యువతే యువకులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా అదనపు కలెక్టర్ మొగిలి స్నేహలత కోరారు. మండల పరిధిలోనే ముష్టికుంట్ల, లక్ష్మీపురం గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఏర్పాటుచేసిన గ్రామ గ్రంథాలయాలను మంగళవారం మొగిలి స్నేహలత ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయాలలో గల పుస్తకాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలు ఏర్పాటు చేయటంతోటే తమ పని అయిపోయిందని అధికారులు అనుకోవద్దని వాటిని సద్వినియోగం చేసుకునే విధంగా యువతి, యువకులను చైతన్యవంతులను చేయాలని కోరారు. విద్యార్థులు ప్రధానంగా పాఠశాలలోనే ఉంటారని వారిని కాకుండా గ్రామంలో చదువుకున్న నిరుద్యోగ యువతి, యువకులను ఎక్కువ సంఖ్యలో ఈ గ్రంథాలయంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని మండల అధికారులను, గ్రామపంచాయతీ సర్పంచులను, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గ్రామ గ్రంథాలయానికి ఏమి అవసరమో, ఆ అవసరమైన అన్ని పుస్తకాలను తాము సరఫరా చేస్తామని ఆమె స్పష్టం చేశారు. అధికారులకు అవసరమైన పుస్తకాలు కాకుండా యువతకు, ప్రజలకు ఉపయోగపడే పుస్తకాలను మాత్రమే ఉంచాలని ఆదేశించారు. ముష్టికుంట్ల గ్రంథాలయంలో ఏర్పాట్లు పట్ల ఆమె కొంత అసహనం వ్యక్తం చేశారు.ఎవరు ఇక్కడ బాధ్యులు అంటూ అసహనం వ్యక్తం చేశారు. గ్రంథాలయంలో అవసరమైన సిబ్బందిని వెంటనే నియమించాలని గ్రామపంచాయతీ సర్పంచిని ఆదేశించారు. గ్రంథాలయంలో అవసరమైన అన్ని మౌలిక వసతులను గ్రామపంచాయతీ వెంటనే కల్పించాలని ఆదేశించారు. గ్రంథాలయానికి వచ్చేవారు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని వసతులను కల్పించాలని, ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీవో బడేపూడి వేణుమాధవ్ ను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, ఎంపీడీవో బోడెపూడి వేణుమాధవ్, ఎం పి ఓ వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, సర్పంచులు షేక్ బిజాన్ బి, నన్నక లక్ష్మి లక్ష్మీపురం ఉపసర్పంచ్ గుడ్డురి ఉమ, పంచాయతీ కార్యదర్శులు బోయినపల్లి శ్రీనివాసరావు, బంధం అర్జున్, భానోత్ శివుడు, అంగనవాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గతంలో కంటే బలంగా...

(మొదటి పేజీ తరువాయి)

**అమెరికా కాంగ్రెస్‌లో కీలక ప్రసంగం**

అమెరికా చట్టసభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగించనున్నారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు ఎల్లవేళలా పటిష్టంగా ఉండేందుకు అమెరికా కాంగ్రెస్ ఎప్పుడూ వెన్నుదన్నుగా నిలిచిందని , ఈ నేపథ్యంలో తాను జాయింట్ సెషన్‌లో మాట్లాడనుండటం కీలకం అవుతుందని ప్రధాని వివరించారు. కేవలం ప్రభుత్వాలు అధికారిక వ్యవస్థల మధ్యనే కాకుండా ప్రజల మధ్య అనుబంధాలు దేశాల మధ్య స్నేహ వారధులను బిగుసుకునేలా చేస్తాయని తెలిపారు.ఈ కోణంలో ఇరుదేశాల మధ్య వాడిపోని విశ్వాసం నెలకొంటుంది. భారత్ అమెరికా మధ్య ఇటువంటి పరిపూర్ణపు సహకారపు నమ్మకాల పయనం కేవలం ఇరుదేశాలకే కాకుండా ప్రపంచ స్థాయిలో ప్రధాన విషయం అవుతుందన్నారు. ప్రవాస భారతీయులతో తాను ఇష్టాగోష్టి సమావేశం నిర్వహించబోతున్నానని, ఇది తన మనస్సుకు బాగా ఆకట్టుకునే దశ అవుతుందని తెలిపారు. ఇండో అమెరికన్లు అమెరికాలో ఓ ప్రభావిత వర్గంగా ఉంది. ఈ శ్రేణులు మన అత్యున్నత విలువల సమాజాన్ని అక్కడ ప్రతిఫలిస్తున్నాయని, వారితో ముచ్చటించడం తనతో తానే మాట్లాడుకోవడం అవుతుందని అన్నారు.తన పర్యటన దశలో కొందరు ప్రముఖ సంస్థల కార్యనిర్వాహక అధికారిక స్థానాల్లోని సిఇఒలతో తాను జరిపే చర్చలు మేలు చేస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచానికి ఇప్పుడు సరఫరా వ్యవస్థ పటిష్టం కావడం అత్యవసరం. పెట్టుబడులు వ్యాపార వాణిజ్యాలను మరింత ఉన్నతికి తీసుకువెళ్లడం ప్రధాన ఘట్టం అవుతుంది. దీని ఫలితంగానే ప్రపంచస్థాయిలో పటిష్టం అయ్యే సరఫరా వలయం మరింత దృఢమవుతుందన్నారు. ఇరు దేశాల ఉమ్మడివిలువలు అయిన ప్రజాస్వామ్యం, వైవిధ్యత, భిన్నత్వంలో ఏకత్వం, స్వేచ్ఛ వంటివి ఈ పర్యటన దశలో మరింత వెల్లివిరుస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# విద్యారంగంలో తెలంగాణ దేశానికే రోల్‌మోడల్



మంచిర్యాల బ్యూరో, నిర్మల్, జూన్ 20, ప్రజాపాలన: ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయటానికి సీయం కేసీఆర్ అనేక చర్యలు తీసుకున్నారని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. తెలంగాణ లో గురుకులాలు అద్భుతమైన ఫలితాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారయని తెలిపారు. విద్యారంగంలో తెలంగాణ దేశానికే రోల్‌మోడల్‌గా మారుతున్నదని పేర్కొన్నారు. మంగళవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న విద్యాదినోత్సవం సందర్భంగా 'మన ఊరు-మన బడి' కార్యక్రమంలో నిర్మల్ పట్టణంలో నూతనంగా నిర్మించిన రాంనగర్, సోఫినగర్ పాఠాశాలను జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం ప్రగతిబాటలో ముందుకు సాగుతున్నదని, తొమ్మిదేళ్ళలో ఊహించని విధంగా విద్యాభివృద్ధిలో పురోగతి సాధించిందని పేర్కొన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యారంగాన్ని తలదన్నేలా ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో విద్యా బోధన, మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ దూరదృష్టితో గ్రామీణులకు, పేదలకు నాణ్యమైన ఇంగ్లిష్ మీడియం విద్యను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఒకపక్క ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ.. మరోపక్క సంక్షేమశాఖలవారీగా కొత్తగా గురుకుల పాఠశాలలను నెలకొల్పుతూ సత్ఫలితాలు సాధిస్తున్నామని వివరించారు. అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న దాదాపు 25 లక్షల మంది విద్యార్థులకు రూ. 140 కోట్లతో రెండు జతల యూనిఫామ్స్, రూ. 190 కోట్లతో ఉచితంగా టెక్ట్స్ బుక్స్, సంవత్సరం పొడవునా రూ. 35 కోట్ల ఖర్చుతో రాగి జావా ఇవ్వాలని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నిర్ణయించారని పేర్కొన్నారు. 12 లక్షల 50 వేల మంది విద్యార్థులకు రూ. 56 కోట్ల విలువ గల నోట్ బుక్స్, 34.25 కోట్ల విలువ చేసే ట్యాబ్స్ 19,800 మంది టీచర్స్‌కు అందించనున్నామని వెల్లడించారు.

## ఖేడ్ లో విద్యా దినోత్సవం విజయవంతం: ఎంఎల్ఎ భూపాల్ రెడ్డి

హైదరాబాద్ 20 జూన్ ప్రజాపాలన: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 2 వ తేదీ నుండి 22 లో తేదీ వరకు



రోజు వారి కార్యక్రమాలతో ప్రణాళిక తయారు చేసి అదే క్రమంలో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనిని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా రోజు వారీ కార్యక్రమాలను వివిధ శాఖల అధికారులు ఆయా జిల్లా పరిపాలనా అధికారుల సారధ్యంలో మంత్రులు ప్రజా ప్రతినిధులు నాయకులు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో జూన్ 20వ తేదీన విద్యా దినోత్సవం రాష్ట్రంలో ఘనంగా నిర్వహించారు .సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ నియోజకవర్గ పరిధిలో నారాయణ్ ఖేడ్ మనూర్, సిర్గాపూర్ మరియు కల్హేర్ మండల పరిధిలోని పాఠశాలలో విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల మరమ్మత్తు పునః నిర్మాణం చేసిన పాఠశాల లను నారాయణ్ ఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి చేతులమీదుగా ఈ రోజు పాఠశాలను పునః ప్రారంభం చేశారు.మన ఊరు మన - బడి, మన బస్తి -మన బడి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతగా పాఠశాలలను నూతనీకరించారు. పాఠశాల భవనాలకు తగిన మరమ్మతులు చేసి తరగతి గదులను ఆధునీకరించారు.విద్యార్థులు కూర్చో డానికి డెస్క్ లు ఉపాధ్యాయులకు టేబుల్ కుర్చీలు గ్రీన్ చాక్ బోర్డు , మూత్ర శాలలు అదనపు గదుల నిర్మాణం, హైస్కూల్ లో డైనింగ్ హాల్, ప్రహరీ గోడ,వంటి పాల, త్రాగు నీరుతదితర సౌకర్యాలను ప్రభుత్వం మన ఊరు మన బడి పథకం ద్వారా ఏర్పాటు చేశారు.ముఖ్య మంత్రి కేసీఆర్ ఆద్వర్యంలో విద్య కోసం అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ప్రజలు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలనితల్లి తండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చదివించాలని ఎంఎల్ఏ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక సభ్యుడు, స్థానిక సర్పంచ్ లు విద్యా కమిటీ చైర్మన్ లు, ప్రధానోపాధ్యాయులు , అధికారులు విద్యార్థులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విద్యా దినోత్సవం విజయవంతం చేశారు.

# టిఆర్ఎస్ నాయకులరా అసత్య ప్రచారాలు మానండి



శంకరపట్నం జూన్ 20 ప్రజాపాలన రిపోర్టర్: శంకర పట్నం మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ధర్మారం గ్రామంలో జరిగిన భూలక్ష్మి,మహాలక్ష్మి,బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులకు ధర్మారం గ్రామ యువకులకు మధ్య జరిగిన సంఘటనను మొత్తం కాంగ్రెస్ పార్టీ పైన బురద జల్లి పార్టీని మధ్యలోకి లాగడం సరైనది కాదని అన్నారు. ఆ సంఘటనకు కాంగ్రెస్ పార్టీకి గానీ, కాంగ్రెస్ నాయకులకు గానీ ఎలాంటి సంబంధం లేదన్నారు. కావాలని కొందరు నాయకులు జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీని బద్నాం చేస్తున్నారని ఆరోపించారు. యువకులు గ్రామ అభివృద్ధి జరగడంలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లాలని చేసిన ప్రయత్నంలో జరిగిన యాదృచ్ఛిక సంఘటనకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఏమైనా సంబంధం ఉందా అని ప్రశ్నించారు. ధర్మారం గ్రామ యువకులకు ఫోన్ పేలు, గూగుల్ పే ల ద్వారా నగదు బదలాయింపు జరిపి గొడవలు సృష్టించినాడని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కవంపల్లి సత్యనారాయణ పైన అసత్య ప్రచారాలు ఆరోపణలు చేయడం మంచిది కాదని హితవు పలికారు. మీ వద్ద ఎలాంటి ఆధారాలు ఉన్నా స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద మీరు నిరూపణ చేయాలని, మేము బహిరంగ చర్చకు సిద్ధం అని సవాలు విసిరారు. అక్కడ జరిగిన సంఘటనను ఆ గ్రామ యువకులే మండల నాయకులకు సమాచారం అందించి మాకు ఇక్కడ అన్యాయం జరుగుతుందని గ్రామ అభివృద్ధి కొరకు ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని మా నాయకులకు ఫోన్ చేసి చెప్పుకున్నారు. గ్రామ దేవతల దర్శనానికి కవ్వంపల్లి సత్యనారాయణ వస్తున్న సందర్భంలో యువకులు వచ్చి టిఆర్ఎస్ నాయకులు ఊరు సమస్యలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని, రాత్రిళ్ళు మాఇంటి వద్ద కాపు కాసి అక్రమ అరెస్టులు చేసే బయ బ్రాంతులకు గురి చరిస్తున్నారని చెప్పగా మా నాయకుడు స్పందించి చదువు కునే యువకుల పై కేసులు పెడితే వారి జీవితాలు ఆగమైతయాని మనోదర్యం చెప్పారు. దానిని ఆసరా చేసుకుని టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పై తప్పుడు ప్రచారం చేసన్తూ దళితుల ఆత్మగౌరవం కించపరిచేలా ప్రయత్నం చేస్తున్నారని, స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దళితుల పట్ల నిజమైన చిత్త శుద్ధి ఉంటే గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లను, పింఛన్ రాని వృద్ధులకు పింఛన్లు, దళితులకు మూడెకరాల భూమిని,అర్హులైన దళితులకు దళిత బందు ఇప్పించండి, అంతేకానీ ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి భ్రయబంతులకు గురి చేయడం సరికాదాని అన్నారు. ప్రజల్లో కవ్వంపల్లికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బీ ఆర్ ఎస్ నాయకులు దుష్ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. ఖబర్దార్ బీ ఆర్ ఎస్ నాయకులారా ఇప్పటికైనా నిజ నిజాలు తెలుసుకొండి తప్పుడు ప్రచారం చేస్తే రానున్న రోజుల్లో ప్రజలే మీకు బుద్ధి చెప్తారని కాంగ్రెస్ పార్టీ తరఫున హెచ్చరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు గరిగే ప్రభాకర్, నాయకులు దేవునూరి కిష్టయ్య, కనకం కుమారస్వామి, గోదరి రాజు, సంపత్, విష్ణువర్ధన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శంకరపట్నం మండల తహసీల్దార్‌కి వినతి పత్రం



శంకరపట్నం జూన్ 20 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం తహసీల్దార్ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు ఇండ్లు ఇళ్ల స్థలాల గూర్చి ఎమ్మార్వో గూడూరి శ్రీనివాసరావుకి మంగళవారం వినతి పత్రం సమర్పించారు. శంకరపట్నంమండల పరిధిలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలందరికీ ఇంటి స్థలాలు కేటాయించి, ఇండ్ల నిర్మాణం పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలందరికీ తక్షణమే కేటాయించాలని తెలంగాణ ప్రజాసంఘాలు పోరాట వేదిక ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు అవుతున్న పేదవాడికి సొంత ఇల్లు లేకపోవడం, పేద ప్రజల పట్ల పాలకుల చిత్తశుద్ధి ఏమిటో స్పష్టమవుతుందని అన్నారు. ఉండడానికి ఇల్లు లేక, చేసుకోవడానికి చేతినిండా పనులు దొరక్క అద్దె ఇళ్ళలో ఉంటూ అనేక అవమానాలు భరిస్తున్నారని అన్నారు. ప్రతి పౌరుడికి తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట ఉండడానికి ఇల్లు కల్పించాలనే భారత రాజ్యాంగ స్ఫూర్తిని పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు .ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయాలేదని అన్నారు. ఇల్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అర్హులైన పేద ప్రజలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. సొంత ఇంటి స్థలం ఉన్నవాళ్ళకు ఇండ్లు కట్టుకోవడానికి రూ. 3 లక్షలు ఆర్థిక సాయం చేస్తామని గృహలక్ష్మి పథకాన్ని ప్రకటించారు. రూ.5 లక్షలకు పెంచి అర్హులైన పేదలందరికీ వర్తింప చేయాలని అన్నారు. ఇంటి స్థలం లేని పేదలకు స్థలం కేటాయించి నిర్మాణం వ్యయం ఇవ్వాలని అన్నారు.రాజకీయ పలుకుబడి కలిగిన పెద్దలు, ఇతర కార్పొరేటు, రియల్ ఎస్టేట్ సంస్థలు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను రెగ్యులరైజ్ చేసేందుకు ప్రభుత్వం పూనుకుంటున్నదని అన్నారు. ప్రభుత్వ జీవోల్లో ఉన్న అస్పష్ట నిబంధనలను తొలగించాలని డిమాండ్ చేశారు. గుడెసెలు వేసుకున్న పేదలను తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి, అక్రమ కేసులు పెట్టి హింసిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ భూముల్లో పక్కా ఇండ్లు నిర్మాణం చేసి ఇవ్వాలి,లేనిచో మేమే మండల పరిధిలోని ప్రభుత్వ భూమిలో ఇండ్లు, ఇళ్ల స్థలాలు, డబల్ బెడ్రూం సాధనకై గుడిసెలు వేసుకొని భూమి స్వాధీనం చేసుకుంటామని తెలియ చేశారు.ఇప్పుడు స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయం లో ఇండ్లు, ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని పెద్ద ఎత్తున వ్యక్తిగత దరఖాస్తులు పెట్టిస్తున్నము. పేదలు నివాస ప్రాంతాలలో విశ్రుత ప్రచారం నిర్వహించి జులై 1న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహిస్తామని తెలిపారు.

అప్పటికి ప్రభుత్వము నుండి సానుకూల నిర్ణయం రాకపోతే ప్రభుత్వ స్థలాల్లో భూపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు లింగయ్య, రాజయ్య, గరిగే కోటి, రమేష్, యుగంధర్, నూనె రవి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ లోన్ దరఖాస్తు గడువును పొడిగించాలి



శంకరపట్నం జూన్ 20 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల కేంద్రంలో మంగళవారం జాతీయ బీసీ సంఘం మండల అధ్యక్షుడు బొంగొని అభిలాష్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీసీ లోన్ దరఖాస్తు ప్రక్రియ మొదలైయి కేవలం రెండు వారాల గడువు ఇవ్వడంతో ఈ మంగళవారమే దరఖాస్తు గడువు చివరి రోజు కావడంతో సర్వర్ సమస్యల వలన చాలా మంది ప్రజలు ధరకాస్తును చేసుకోలేక పోతున్నారు కావున తక్షణమే గడువు పెంచాలని, అతి తక్కువ సమయం ఉన్నందున పథకం ప్రయోజనం అందరికి చేరే అవకాశం లేదని, అలాగే కేవలం15 బీసీ కులాలకు కాకుండా మిగతా బీసీ కులాలకు కూడా దశల వారీగా లోన్ దరఖాస్తు ప్రక్రియను తీసుకోవాలని, లోను నిధుల విడుదలకు ఎటువంటి జాప్యం చేయకూడదని బీసీ సంక్షేమ శాఖను, ప్రబుత్వాన్ని కోరుతున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బీసీ యువజన సంఘం ఊపాధ్యక్షులు బొంగొని శ్రావణ్, గుర్రం శరత్ బాబు, న్యాలం మణిసాయి, అక్షయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



శంకరపట్నం జూన్ 20 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామ శివారులో ఈనెల 18న జరిగిన రోడ్డు ప్రమాదంలో హుజురాబాద్ మండలం కందుగుల గ్రామానికి చెందిన రహీంకు (43)తీవ్ర గాయాలయి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడి భార్య నజీమా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు కేశవపట్నం ఎస్సై దేశ్ చంద్రశేఖర్ తెలియజేశారు.

## బదిలీపై వెళ్తున్న డిపిఓ ఏఓ, సిసిఎస్ ఇన్స్పెక్టర్లకు సన్మానం: జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్



ఆసిఫాబాద్ జిల్లా (ప్రతినిధి,సురేష్ చారి,జూన్ 20): ఆసిఫాబాద్ డిపిఓలో ఏవోగా విధులు నిర్వహిస్తు బదిలీపై ఆదిలాబాద్ కు వెళ్తున్న భక్త ప్రహ్లాద్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ కరీంనగర్ 2 కు వెళ్తున్న కరిముల్లా ఖాన్ లను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మంగళవారం జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగం తో పాటు కుటుంబానికి సమయం కేటాయించడం ముఖ్యమని, ఉద్యోగం ఎక్కడ చేసినా క్రమశిక్షణతో బాధితయుతంగా పని చేయడం ముఖ్యమన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆసిఫాబాద్ డిఎస్పీ శ్రీనివాస్, సీఐలు సుధాకర్, రాణా ప్రతాప్, రమేష్,పవన్ కుమార్, ఆర్ఐలు భరత్ భూషణ్, శ్రీనివాస్, కిరణ్,శ్రీనివాస్ రెడ్డి, ఇన్షవ్ అలీ, సిబ్బంది పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 21, జూన్ 2023

# కాంగ్రెస్‌కు ఎందుకీ ఆక్రోశం?

న్యూఢిల్లీలోని తీన్‌మూర్తి భవన్‌లో నెహ్రూ స్మారక ప్రదర్శనశాల, గ్రంథాలయం (ఎన్ఎంఎంఎల్) పేరును ప్రధానమంత్రి ప్రదర్శనశాల, గ్రంథాలయ సొసైటీగా మార్చడంపై కాంగ్రెస్ తీవ్ర నిరసన వ్యక్తం చేయడం ఆ పార్టీ బానిస మనస్తత్వానికి నిదర్శనం తప్ప మరేమీ కాదు. నిజానికి తీన్‌మూర్తి భవన్ ఒక సామ్రాజ్యవాద చిహ్నం. బ్రిటిష్‌వారు న్యూఢిల్లీకి రాజధానిని మార్చిన తర్వాత ఈ భవన్‌ను నిర్మించారు. భారతదేశంలో బ్రిటిష్ సైన్యం కమాండర్ ఇన్ ఛీఫ్ దీన్ని తన నివాసంగా మార్చుకున్నారు. భారతీయుల చెమట నెత్తురుతో 90 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ భవన్ ఏమీ నెహ్రూ, ఆయన కుటుంబీకుల వ్యక్తిగత సొత్తు కాదు. బ్రిటిష్ వారు వెళ్లిపోయిన తర్వాత నెహ్రూ తొలి ప్రధానిగా 1947 నుంచి ఈ భవన్‌లో నివసించారు. అయినంత మాత్రాన దానిపై ఆయన కుటుంబీకులకు హక్కు ఎలా ఉంటుంది? నెహ్రూ మరణించిన అనంతరం ఆ భవన్‌ను కాంగ్రెస్ పార్టీ ఆయన స్మారక చిహ్నంగా మార్చింది. నెహ్రూ వ్యక్తిగత చిహ్నాలతో ఈ భవనాన్ని నింపింది. నెహ్రూ, ఆయన కుటుంబీకుల పట్ల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను విధేయులుగా, వందిమాగధులుగా మార్చే క్రమం అప్పుడే ప్రారంభమైంది. ఆ తర్వాత ఇందిరాగాంధీ నివసించిన బంగళాను కూడా ఇదే విధంగా ఆమె వ్యక్తిగత స్మారక చిహ్నంగా మార్చారు. అంతేకాదు, దేశంలో అనేక ప్రాంతాలను, మార్గాలను నెహ్రూ కుటుంబీకుల స్మృతి చిహ్నాలుగా మార్చారు. ఉదాహరణకు తీన్‌మూర్తి భవన్‌ను నిర్మించిన బ్రిటిష్ ఇంజనీరే బ్రిటిష్‌వారు షాపింగ్ చేసుకోవడం కోసం ఢిల్లీ నడిబొడ్డున కన్నాట్ ప్లేస్‌ను నిర్మిస్తే కాంగ్రెస్ పాలనలో ఈ ప్రాంతాన్ని రాజీవ్ చౌక్‌గా మార్చారు. ప్రజల ఆస్తులను తమ స్మారక చిహ్నాలుగా మార్చి దేశ ప్రజలను బానిసలుగా చూసే కాంగ్రెస్ సంస్కృతి బ్రిటిష్ సంస్కృతి కంటే భిన్నమైనదేమీ కాదు. ఈ దేశంలో నెహ్రూ పేరిట ఎన్నో సంస్థలు ఉన్నాయి. ఢిల్లీలో అరాచక మూకలకు నిలయంగా మారిన జేఎన్‌యూ ఆయన పేరుమీదే ఉన్నది. దేశంలోని వందలాది నవోదయ విద్యాలయాలకూ ఆయన పేరే పెట్టారు. బాలభవన్‌లకూ ఆయన పేరే. అనేక విద్యా, వైద్య, ఇంజనీరింగ్, పరిశోధనా సంస్థలకూ నెహ్రూ పేరిట నామకరణం చేశారు. అనేక పురస్కారాలు ఆయన పేరున ప్రవేశపెట్టారు. ఆఖరుకు పార్కులు, స్టేడియంలు, కళా కేంద్రాలు, ప్లానెటోరియంలు, రహదారులు, సొరంగాలు, వంతెనలు, కాల్వలను కూడా నెహ్రూ పేరు వదలలేదు. నెహ్రూ పేరిట కనీసం ఒక సంస్థ అయినా లేని రాష్ట్రం దేశంలో లేదంటే అతిశయోక్తి లేదు. పావురం ఎగురవేసే నెహ్రూ విగ్రహాలు వేల సంఖ్యలో దేశంలో నెలకొల్పారు. పట్టణాభివృద్ధికి కూడా ఆయన పేరిట జవహర్‌లాల్ నెహ్రూ అర్బన్ రిన్యూవల్ మిషన్ అనే పథకాన్ని ప్రవేశపెట్టారు. ఇందిరాగాంధీ, రాజీవ్ పేరిట కూడా మనకు పలు సంస్థలు, మార్గాలు, ప్రాజెక్టులు, పథకాలు కనపడతాయి. వైద్య, విద్యా సంస్థలు, స్టేడియంలు, విమానాశ్రయాలు కూడా వారి పేరున కనపడుతాయి. గ్రామగ్రామాన ఇందిర, రాజీవ్ విగ్రహాలను ప్రతిష్ఠాపించారు. ఈ నేపథ్యంలో జవహర్‌లాల్ నెహ్రూ ప్రదర్శనశాల, గ్రంథాలయం పేరును ప్రధానమంత్రుల ప్రదర్శనశాల, గ్రంథాలయంగా మారిస్తే బానిస జీవులైన కాంగ్రెస్ నేతలకు కోపం రాకుండా ఎలా ఉంటుంది? నెహ్రూ కుటుంబీకుల పేర్లు కాకుండా మరెవరి పేర్లకైనా వారు ప్రాధాన్యత నిచ్చారా? లాల్ బహదూర్ శాస్త్రి, పీవీ నరసింహారావుల పేరిట వారు ఎన్ని స్మారక చిహ్నాలు, విద్యాసంస్థలు నెలకొల్పారు? పీవీ నరసింహారావుకు ఢిల్లీలో సమాధి లేకుండా చేసి ఆయన భౌతిక కాయాన్ని అవమానించి హైదరాబాద్ పంపించిన చరిత్ర వారికి లేదా? మోదీ అధికారంలో రాగానే పీవీతో పాటు అందరు ప్రధానమంత్రుల స్మృతి చిహ్నాలకు రాజ్‌ఘాట్ సమానంలో ప్రాధాన్యత నిచ్చారు. అదే విధంగా తీన్‌మూర్తి భవన్‌ను అందరు ప్రధానమంత్రుల కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, చారిత్రక పరిణామాల అద్భుత ప్రదర్శనశాలగా మార్చారు. ఇప్పుడు తీన్‌మూర్తి భవన్‌లో ప్రవేశిస్తే భారత దేశంలో జరుగుతున్న సాంకేతిక అభివృద్ధిని చూసి ప్రతి ఒక్కరికీ దేశం పట్ల గర్వం కలుగుతుంది. మోదీ హయాంలో ప్రధానమంత్రి పేరుతోనే పలు పథకాలు అమలు చేస్తున్నారు. ఎక్కడా ఆయన పేరుతో పథకాలు కానీ, ప్రాజెక్టులు కానీ అమలు కావడం లేదు. కొన్ని పథకాలు దేశభక్తి స్ఫూర్తితో అమలు చేస్తున్నారు. ఉదాహరణకు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ అలాంటిదే. విచిత్రమేమంటే ప్రధానమంత్రి పేరుతో దేశ వ్యాప్తంగా అమలు కావల్సిన పథకాలకు రాష్ట్రాల నేతలు తమ పేర్లు పెట్టుకుంటున్నారు. జగనన్న, కేసీఆర్ పేర్లతో కేంద్ర స్థాయి పథకాలు అమలు అవుతున్నాయి. కేంద్రం డబ్బుతో తాము రాజకీయ ప్రయోజనాలు పొందేందుకు ప్రయత్నించడం వారి నీచ రాజకీయాలకు నిదర్శనం. అయినా ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కించిత్ బాధలేదు. తన వ్యక్తిగత ప్రయోజనం కోసం, పేరు కోసం ఆయన ఏ పథకాన్నీ ప్రవేశపెట్టలేదు. దేశంలో వలసవాద, బానిస సంస్కృతిని నిర్మూలించాలన్నదే ఆయన తపన, అందుకే రాజ్‌పథ్ పేరును కర్తవ్యపథ్‌గా మార్చారు. కాంగ్రెస్ నేతలు విస్మరించిన సుభాష్ చంద్రబోస్, సర్దార్ పటేల్‌కు ప్రాధాన్యతనిచ్చి వారి స్ఫూర్తిని శాశ్వతం చేసే ప్రయత్నం చేశారు. గత జనవరిలో అండమాన్ నికోబార్ ద్వీపాల్లో ఉన్న 21 అతి పెద్ద ద్వీపాలకు కూడా దేశం కోసం ప్రాణాలర్పించిన 21 మంది పరమ్ వీరచక్ర పురస్కార గ్రహీతల పేర్లతో నరేంద్రమోదీ నామకరణం చేశారంటే ఆయన నరనరాల్లో దేశ భక్తి ఏ విధంగా ప్రవహిస్తుందో అర్థమవుతుంది. రాస్ ఐలాండ్ పేరును నేతాజీ సుభాష్ చంద్రబోస్ ద్వీప్‌గా మార్చారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతిని పరాక్రమ్ దివస్‌గా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అప్పటి వరకూ మన ద్వీపాల పేర్లు బానిస పాలనకు చిహ్నాలుగా ఉండేవి. ఇప్పుడు మేజర్ సోమనాథ్ శర్మ, పీరూ సింగ్, మేజర్ సైతాన్ సింగ్, కెప్టెన్ మనోజ్ పాండే, సుబేదార్ లాన్స్ నాయక్, వీర్ అబ్దుల్ అహ్మద్, మేజర్ రామస్వామి పరమేశ్వరన్ తదితరుల పేరిట అండమాన్, నికోబార్‌లో ద్వీపాలు విరాజిల్లుతున్నాయి. కార్గిల్ యుద్ధంలో మరణించిన కెప్టెన్ విక్రమ్ బత్రా పేరును అండమాన్‌లో ఒక పర్వతానికి పెట్టారు. దేశానికి నెహ్రూ, ఇందిర, రాజీవ్‌ల కన్నా ఎక్కువ త్యాగాలు చేసిన అమరవీరుల పేర్లు సంస్థలకు, ప్రదేశాలకు పెట్టేందుకు మోదీ ఏనాడూ వెనుకాడలేదు. కాని కాంగ్రెస్‌లో బానిసత్వం రక్తంలో నిండిన నేతలు నేతాజీ వంటి పేర్లను చెరిపివేసి ఒకే కుటుంబ సభ్యులకు నీరాజనాలు పట్టడంలో తమ జీవిత కాలం గడుపు తారు. వారి భజనల్లో తన్మయత్వం చెందుతారు. ఏ హోదా లేకపోయినా రాహుల్ గాంధీ వంటి నేతలు ఎటువంటి అర్థం పర్థం లేని మాటలు మాట్లాడినా వారు పరవశం చెందుతారు.. కాంగ్రెస్ బానిస బతుకులను ఎవరూ మార్చలేరు. నరేంద్రమోదీ దేశ భక్తిని ఎవరూ శంకించలేరు.

# ఆర్థిక వృద్ధి కోసం ఎగుమతులపై ఆధారపడితే...

రెండు ప్రపంచ యుద్ధాల నడుమ కాలంలో వచ్చిన అనుభవాలతో ఎగుమతులపై ఆధారపడి ఆర్థిక వృద్ధి సాధించాలన్న వ్యూహాన్ని చాలా దేశాలు విడిచిపెట్టాయి. నయా ఉదారవాద విధానాలు ముందుకొచ్చాక ఆ నాడు విడిచిపెట్టిన వ్యూహమే మళ్ళీ ముందుకొచ్చింది. ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరొకసారి సంక్షోభంలో చిక్కుకుంది. అందుచేత ఈ వ్యూహానికి కాలం చెల్లే సమయం దగ్గరపడింది. ఎగుమతుల మీద ఆధారపడి సాధించే ఆర్థిక వృద్ధి పైకి ఒక విజయంలా కనిపించినా, ఒక్క దెబ్బకి అదంతా మటుమాయం అయిపోయే ప్రమాదం ఉంది. ఎందుకంటే, ఆ వృద్ధి అంతా అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి దయ మీద ఆధారపడి వుంటుంది. ఆ ద్రవ్య పెట్టుబడి దురాశకే ఆ వృద్ధి కాస్తా బలైపోతుంది కూడా. ముందు శ్రీలంక, తర్వాత పాకిస్తాన్, తర్వాత తాజాగా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న మరో పొరుగు దేశం బంగ్లాదేశ్. తాజాగా ఐఎంఎఫ్ నుండి బంగ్లాదేశ్ 450 కోట్ల డాలర్ల రుణాన్ని అర్థించింది. ఇదిగాక, ఇప్పటికే ప్రపంచ బ్యాంక్ నుండి 100 కోట్ల డాలర్లను, రుణదాతలుగా ఉండే దేశాల నుండి, ఏజన్సీల నుండి 250–300 కోట్ల డాలర్లను రుణంగా కోరుతోంది. ప్రస్తుతం బంగ్లాదేశ్ వాణిజ్య లోటు రోజురోజుకూ పెరిగిపోతోంది. విదేశీ మారక నిల్వలు తరిగిపోతున్నాయి. కరెన్సీ విలువ పడిపోతోంది. ద్రవ్యోల్బణం రికార్డు స్థాయిలో ఉంది. ఇంధన రంగంలో ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభం ఫలితంగా భారీ స్థాయిలో విద్యుత్ కోతలు అమలు జరుగుతున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వం బింకంగా, పెద్ద ఇబ్బందులేమీ లేనట్టు పైకి వ్యవహరిస్తోంది. కొద్ది నెలల క్రితం వరకూ అందరూ బంగ్లాదేశ్ ఆర్థిక విజయగాథల గురించి గొప్పగా చెప్తూ వచ్చారు. ఆ ప్రచారాన్ని ప్రస్తుత పరిణామాలు పరిహసిస్తున్నాయి. స్త్రీలలో అక్షరాస్యత 73 శాతానికి చేరిందని, 1971లో పాకిస్తాన్ నుండి విడిపోయినప్పుడు ఎంత శాతం శిశు మరణాలు ఉండేవో, వాటిలో సగానికి ఇప్పుడు తగ్గిపోయాయని, మానవాభివృద్ధి సూచికలో ఇండియా కన్నా, పాకిస్తాన్, మరికొన్ని దేశాల కన్నా బంగ్లాదేశ్ ముందుందని నివేదికలు వెల్లడించాయి. ఈ అభివృద్ధి వాస్తవంగా చెప్పుకోదగ్గదే. చాలా మంది దీనిని ఒక ఆర్థిక అద్భుతంగా అభివర్ణించారు. బంగ్లాదేశ్ స్వతంత్రం సాధించిననాటికి అది చాలా బలహీనమైన ఆర్థిక వ్యవస్థగా ఉండేది. అటువంటిది తన పొరుగుదేశాల కన్నా వేగంగా అభివృద్ధి సాధించగలగడం నిజంగానే గొప్ప విషయం. అటువంటిది ఇప్పుడు ఆ దేశం ఉన్నట్టుండి ఇలా ఆర్థిక చిక్కుల్లో కూరుకుపోవడం చాలామందిని ఆశ్చర్యపరుస్తోంది. శ్రీలంక విషయంలో చెప్పినట్టుగానే, ఇక్కడ కూడా ఈ పరిస్థితికి అవినీతి పెరిగిపోవడమే కారణం అని వ్యాఖ్యానించడం జరుగుతోంది. అవినీతి ఎక్కడైనా ఖండించవలసినదే, బంగ్లాదేశ్ ప్రస్తుత పరిస్థితికి అవినీతే కారణం అని చెప్పడం తేలికే. కాని అది అసలు కారణం కాదు. మరికొందరు చెప్తున్నది ఇలా ఉంది: ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో చాలా సరుకుల అంతర్జాతీయ ధరలు పెరిగిపోయాయని, అందువలన బంగ్లాదేశ్ దిగుమతి చేసుకునే సరుకులకు చెల్లించవలసిన మొత్తం పెరిగిపోయి, అందుకవసరమైన విదేశీ మారకపు నిల్వలు కాస్తా కరిగిపోయాయని వారంటున్నారు. మరోవైపు బంగ్లాదేశ్ ఎక్కువగా తన దేశ అవసరాల కోసం దిగుమతులపై ఆధారపడుతుందని, ఇప్పుడు ఆ దిగుమతులు చేసుకునే శక్తి సన్నగిల్లడంతో దేశంలో సరుకుల ధరలు పెరిగిపోయి ద్రవ్యోల్బణానికి దారి తీసిందని, విదేశీ కరెన్సీ నిల్వలు తరిగిపోయినందువలన బంగ్లాదేశ్ కరెన్సీ మారకపు విలువ తగ్గిపోయిందని, ఆ విధంగా పడిపోకుండా ఉండడానికి చేసిన ప్రయత్నాలు ఫలితాన్నివ్వలేదని వారు వివరిస్తున్నారు. ఈ వివరణలో ఒక లోపం ఉంది. ఇది కేవలం దిగుమతులపైనే తన ఫోకస్ అంతటినీ పెట్టింది. బంగ్లాదేశ్ నుండి జరిగే ఎగుమతుల్లో 83 శాతం రడీమేడ్ దుస్తులదే. ఇప్పుడు దాని ద్వారా వచ్చే ఆదాయం తగ్గిపోయింది. ఈ



విషయాన్ని పై వివరణ పరిగణనలోకి తీసుకోలేదు. కొందరు బంగ్లాదేశీ ఆర్థికవేత్తలు తమ ప్రభుత్వం అనుసరించిన ద్రవ్య విధానమే ఈ దుస్థితికి కారణం అని నిందిస్తున్నారు. వారి వాదన ఇలా ఉంది: బంగ్లాదేశ్ ప్రభుత్వం తన వడ్డీ రేట్లను ఎప్పటికప్పుడు పెంచకుండా స్థిరంగా చాలాకాలం కొనసాగించింది. ఒకవేళ వడ్డీరేట్లను వెంటవెంటనే పెంచివుంటే విదేశాలనుండి ప్రైవేటు ద్రవ్య పెట్టుబడులు ఎక్కువగా దేశంలోకి వచ్చివుండేవి. వాటి తోడ్పాటుతో విదేశీ చెల్లింపుల లోటు ఏర్పడకుండా చూసుకోవడం సాధ్యం అయివుండేది. అప్పుడు బంగ్లాదేశ్ కరెన్సీ మారకపు రేటు కూడా పడిపోకుండా నిలదొక్కుకోగలిగేది. కరెన్సీ మారకపు రేటు పడిపోయినందువలన ఇప్పుడు విదేశీ పెట్టుబడులు రాకుండా నిలిచిపోయిన పరిస్థితి అప్పుడు ఏర్పడేది కాదు. ఐతే ఈ వాదన కూడా పైపై పరిశీలనతో చేసినదే. బంగ్లాదేశ్ వృద్ధి సాధించడం కోసం అనుసరించిన వ్యూహంలోనే అసలు లోపం ఉంది. నయా ఉదారవాద కాలంలో చాలా ఇతర దేశాల మాదిరిగానే బంగ్లాదేశ్ కూడా ఎగుమతులను బాగా పెంచడం ద్వారా వృద్ధి సాధించాలనే వ్యూహాన్ని చేపట్టింది. దాదాపు ఒక అర్ధ శతాబ్దం కాలంగా ఆర్థికవేత్తల మధ్య చర్చల్లో ఎగుమతులపై ఆధారపడి అభివృద్ధి సాధించాలనే వ్యూహం వెనుక విజ్ఞత ఏమిటన్న చర్చ ఒక భాగంగా ఉంది. తూర్పు ఆసియా దేశాలు సాధించిన "అద్భుతం"తో పోల్చితే భారతదేశంలో వృద్ధి చాలా మందకొడిగా ఉందంటూ పోలిక తెచ్చి ఆ విధంగా వృద్ధిరేటులో భారత్ వెనకబడిపోడానికి కారణం అది "లోలోపలికి ముడుచుకుపోయే దృష్టి"తో వ్యవహరించడమే అని ప్రపంచ బ్యాంక్ విమర్శిస్తూ వచ్చింది. ఐతే వాస్తవ జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషించే ఒకానొక అంశాన్ని ఈ చర్చ పూర్తిగా విస్మరించింది. ఒక దేశపు ఆర్థిక వ్యవస్థలో ఉండే మొత్తం డిమాండ్‌లో రకరకాల ఖర్చులు అంతర్భాగంగా ఉంటాయి. వీటిలో కొన్ని స్వయంప్రతిపత్తితో ఉంటాయి. అంటే ఇతర అంశాలమీద ఆధారపడకుండా ఉంటాయి. మరికొన్ని ఆ మొత్తం డిమాండ్ ఏ వేగంతో పెరుగుతోంది అన్న అంశంమీద ఆధారపడి వుంటాయి. ఎగుమతులు, ప్రభుత్వ వ్యయం–ఈ రెండూ స్వయంప్రతిపత్తి కలిగిన ప్రధాన ఖర్చులు. ప్రజల వినిమయ ఖర్చు వారి వారి ఆదాయాల స్థాయిని బట్టి ఉంటుంది (ఒక్కోసారి అందుకు భిన్నంగా ప్రజల వినిమయం కూడా స్వయంప్రతిపత్తి తో వ్యవహరించే సందర్భాలు ఉంటాయి. ఉదాహరణకు: చాలాకాలంగా మార్కెట్‌లో లభించని సరుకు ఉన్నట్టుండి దొరకడం మొదలైతే ప్రజలు ఆ సరుకును తమ తమ ఆదాయాలతో నిమిత్తం లేకుండా కూడా కొంటారు.). ఒక ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ పెరిగినప్పుడే ఆ మేరకు ఉత్పత్తి కూడా పెరుగుతుంది. అప్పుడే ఆ ఆర్థిక వ్యవస్థ వృద్ధి సాధిస్తుంది. అందుచేత డిమాండ్‌ను పెంచాలంటే స్వయంప్రతిపత్తి కలిగిన అంశాలమీద దృష్టి పెంచాలి (అంటే ఎగుమతులను పెంచడం, ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం). ప్రస్తుత నయా ఉదారవాద వ్యవస్థలో దేశాల హద్దుల్ని స్వేచ్ఛగా దాటి ద్రవ్య పెట్టుబడులు ప్రవహించే పరిస్థితి ఉంది. ఆ పెట్టుబడుల ప్రవాహం ఆగిపోకుండా ఉండాలంటే ఏ దేశమైనా ఒకానొక స్థాయిని మించి తన బడ్జెట్‌లో ద్రవ్యలోటును పెరగనివ్వకూడదు. అదే సమయంలో ఆ విధానాల ఒత్తిడి కారణంగా తన దేశంలో సంపన్నులపై పన్నులను పెంచేందుకు ఏ ప్రభుత్వమూ సిద్ధం కాదు. అందువలన ప్రభుత్వ వ్యయాన్ని పెంచే అవకాశాలు పరిమితం అయిపోయాయి. ఇక వృద్ధి సాధించాలంటే ఎగుమతులను పెంచడం ఒక్కటే మార్గం. నయా ఉదారవాద వ్యవస్థలో ఆర్థిక వృద్ధి ప్రధానంగా ఎగుమతులపైన ఆధారపడి జరుగుతుంది. ఇలా ఎగుమతులపై ఎక్కువగా దృష్టి పెట్టి ఏదైనా దేశం వృద్ధిసాధించవచ్చు. కాని ఏ దేశానికైనా వృద్ధిని కొనసాగించే విషయంలో ప్రభుత్వం పోషించే పాత్ర ఇరుసులాగా పని చేస్తుంది. తూర్పు ఆసియా దేశాల ప్రభుత్వాలు అటువంటి పాత్రనే పోషించాయని కొందరు వాదిస్తూంటారు కూడా. ఎగుమతులను బాగా పెంచడం ద్వారా వృద్ధి సాధించాలనే దేశాలలో రెండు తరహాలవి ఉన్నాయి. వాటి మధ్య తేడాను మనం చూడగలగాలి. మొదటి తరహా దేశాలు ఒక క్రమ పద్ధతిలో తమ ఎగుమతులను పెంచుకుంటూ ఆ క్రమంలో వాణిజ్య చెల్లింపు ఖాతాలో మిగులు సాధించి తమ విదేశీ మారకపు నిల్వలను భారీగా పెంచుకుంటాయి. ఈ తరహా దేశాలకు ప్రధాన ఉదాహరణ చైనా. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఎటువంటి ప్రతికూల పరిణామాలు వచ్చినా, ఆ ప్రభావం వలన ఆ దేశపు విదేశీ వాణిజ్య ఖాతాలో ఉన్న మిగులు కొంతమేరకు తగ్గుతుందే తప్ప అంతకు మించి ఆ దేశపు ఆర్థిక వ్యవస్థ ఎటువంటి ఆర్థిక సంక్షోభంలోనూ చిక్కుపడిపోదు. ఐతే, చాలా దేశాలు రెండో తరహాకు చెందుతాయి. ఈ దేశాల విదేశీ వాణిజ్య చెల్లింపుల ఖాతాలో ఎప్పుడూ లోటు కొనసాగుతూనే వుంటుంది తప్ప మిగులు ఉండదు. ఆ లోటును ప్రైవేటు ద్రవ్య పెట్టుబడి ప్రవాహాల సహాయంతో పూడ్చుకుంటూ వుంటాయి. వాటి వద్ద విదేశీ మారకపు నిల్వలు ఉంటాయి. ఐతే అవి ప్రధానంగా రుణాల ద్వారా సమకూర్చుకున్నవే. భారతదేశం ఈ కోవకే చెందుతుంది. దక్షిణాసియా దేశాలలో చాలా భాగం, మూడో ప్రపంచ దేశాలలో చాలా భాగం ఈ కోవకే చెందుతాయి. ఈ తరహా దేశాలలో విదేశీ వాణిజ్య చెల్లింపుల ఖాతాలో లోటు ఒక్కోసారి వేరే వేరే కారణాల వలన పెరిగిపోవచ్చు. అది కరోనా కాలంలో టూరిస్టులు తగ్గిపోయినందువలన విదేశీ మారకపు ఆదాయం పడిపోవడం వంటిది కావచ్చు (శ్రీలంకలో జరిగినట్టు). లేదా ఉక్రెయిన్ యుద్ధం కారణంగా దిగుమతుల ధరలు పెరిగిపోయి లోటు పెరిగిపోవచ్చు. లేదా, ప్రపంచవ్యాప్త ఆర్థిక మాంద్యం కారణంగా ఎగుమతులు తగ్గిపోయి దాని ఫలితంగా లోటు పెరిగిపోవచ్చు (బంగ్లాదేశ్‌లో ఈ రెండు కారణాలూ ప్రభావాన్ని చూపాయి). ఇటువంటి సమయాల్లో ఆ లోటును పూడ్చడానికి ప్రైవేటు ద్రవ్య పెట్టుబడి ప్రవాహాలు బాగా అవసరం అవుతాయి. కాని సరిగ్గా అటువంటి సమయాల్లోనే ఆ ప్రైవేటు ద్రవ్య పెట్టుబడి లోటును పూడ్చేబదులు దేశాన్ని వదిలిపెట్టి బైటకు పోతుంది. దానివలన ఆ లోటు మరింత పెరగుతుంది. దేశం సంక్షోభంలో పడుతుంది. ప్రైవేటు ద్రవ్య పెట్టుబడికి తన స్వంత లాభాలే ముఖ్యం. ఏ దేశం ఏమౌతుందోనన్న ఆందోళన దానికేమీ ఉండదు. ఒక దేశంలో స్థానిక కరెన్సీ విలువ పడిపోతే అక్కడ తమకు వచ్చే లాభాల విలువ కూడా తగ్గుతుంది గనుక ఆ ప్రైవేటు పెట్టుబడి అక్కడి నుండి బైటకు పోడానికే సిద్ధపడుతుంది. అప్పుడు విదేశీ మారకపు లోటు మరింత తీవ్ర సమస్యగా ఆ దేశానికి మారుతుంది. అటువంటి పరిస్థితుల్లో కూడా నయా ఉదారవాదులు, స్వేచ్ఛా మార్కెట్ వాదులు చెప్పినట్టు పరిస్థితులను మార్కెట్ శక్తులకే విడిచిపెడితే ఇక ఆ దేశంలో పరిస్థితి ఎన్నటికీ మామూలు స్థితికి రాదు. అప్పుడే ఆ దేశాల ప్రభుత్వాలు ఐఎంఎఫ్ వంటి సంస్థలను ఆశ్రయిస్తాయి. అక్కడినుండి లభించే రుణంతో విదేశీ చెల్లింపుల లోటు సమస్యను అధిగమించవచ్చునన్న అంచనాలు ఏర్పడగానే ప్రైవేటు ద్రవ్య పెట్టుబడి అక్కడినుండి బైటకు పోవాలన్న ప్రయత్నాన్ని విరమించుకుంటుంది. ఎందుకంటే ఆ రుణం తోడ్పాటుతో ఆ దేశపు కరెన్సీ మారకపు రేటు పడిపోకుండా నిలబడుతుంది అన్న అంచనాకి వస్తుంది. ఐతే అ రుణానికి బదులుగా ఐఎంఎఫ్ చాలా భారీ మూల్యాన్నే కోరుతుంది. సంక్షేమ కార్యక్రమాలకి చేసే ఖర్చు తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను ఎత్తివేయాలని, ప్రభుత్వ రంగ ఆస్థులను విదేశీయులకు అప్పగించాలని – ఇలా ఉంటాయి ఐఎంఎఫ్ షరతులు. నిజానికి విదేశీ చెల్లింపులలో లోటు పెరగడం అనేది మొదట చాలా స్వల్ప మోతాదులోనే ఉంటుంది. అది ఉన్నట్టుండి ఒక్కసారి అమాంతం భారీ లోటుగా పెరిగిపోవడం అనేది ప్రైవేటు ద్రవ్య పెట్టుబడి పుణ్యమే. ఉన్నట్టుండి ప్రైవేటు ద్రవ్య పెట్టుబడి ఆ దేశం నుండి ఉడాయించగానే విదేశీ చెల్లింపుల లోటు అమాంతం విపరీతంగా పెరిగిపోయి దాని నుండి బైటపడడానికి ఆ దేశ ప్రభుత్వం ఐఎంఎఫ్ దృతరాష్ట్ర కౌగిలిలో చిక్కుకుపోతుంది. ఆర్థిక వృద్ధిలో అద్భుతాలు సాధించిన దేశాలు ఉన్నట్టుండి బిచ్చమెత్తుకునే స్థితికి దిగజారిపోవడం ఇందువలనే జరుగుతుంది. ఎగుమతుల మీద ఆధారపడి సాధించే ఆర్థిక వృద్ధి పైకి ఒక విజయంలా కనిపించినా, ఒక్క దెబ్బకి అదంతా మటుమాయం అయిపోయే ప్రమాదం ఉంది. ఎందుకంటే, ఆ వృద్ధి అంతా అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి దయ మీద ఆధారపడి వుంటుంది. ఆ ద్రవ్య పెట్టుబడి దురాశకే ఆ వృద్ధి కాస్తా బలైపోతుంది కూడా. మన పొరుగు దేశాలలో ఇదే విధంగా జరిగింది. శ్రీలంక గాని, బంగ్లాదేశ్ కాని మొదట్లో మానవాభివృద్ధి విషయంలో చాలా మంచి విజయాలను సాధించాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలో చిక్కుకోవడం, దాని వలన చాలా మూడో ప్రపంచ దేశాల ఎగుమతులు దెబ్బ తినడం ఫలితంగా ఇప్పుడు బిచ్చమెత్తుకునే దేశాల లిస్టు పెరుగుతోంది. రాబోయే రోజుల్లో మరింత పెరుగుతుంది. చాలా ఎక్కువ స్థాయిలో తమ వద్ద విదేశీ మారకపు నిల్వలు ఉన్నాయన్న ధీమా వలన ఉపయోగం లేదు. ఆ నిల్వల్లో ఎక్కువ భాగం వాణిజ్యంలో సాధించిన మిగులు వలన ఏర్పడిందేమీ కాదు. విదేశీ ప్రైవేటు ద్రవ్య పెట్టుబడి అందులో అత్యధిక భాగంగా ఉంది. భారత దేశానికి ఉన్న ఒకే ఒక్క భరోసా ఏమిటంటే ఆహారధాన్యాల నిల్వలు మన దగ్గర బాగా ఉండడం (అది కూడా మన ప్రజలు అందరూ కడుపునిండా తినలేని పరిస్థితి వలన ఏర్పడిన నిల్వలే). ఇంకొక సానుకూల అంశం అమెరికా ఆంక్షలకు గురైన రష్యా నుండి చమురు దిగుమతులు చేసుకునే వీలు ఉన్న అంతర్జాతీయ పరిస్థితులు. ఒకవేళ మోడీ చేసిన నల్ల వ్యవసాయ చట్టాలు గనుక అమలు లోకి వచ్చివుంటే ఈ పాటికి మన ఆహార నిల్వలు కాస్తా కరిగిపోయి వుండేవి. అంటే ఇప్పుడు దేశాన్ని కాపాడినది ఆ రోజు రైతులు సాగించిన పోరాటమే.

రెండు ప్రపంచ యుద్ధాల నడుమ కాలంలో వచ్చిన అనుభవాలతో ఎగుమతులపై ఆధారపడి ఆర్థిక వృద్ధి సాధించాలన్న వ్యూహాన్ని చాలా దేశాలు విడిచిపెట్టాయి. నయా ఉదారవాద విధానాలు ముందుకొచ్చాక ఆ నాడు విడిచిపెట్టిన వ్యూహమే మళ్ళీ ముందుకొచ్చింది. ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరొకసారి సంక్షోభంలో చిక్కుకుంది. అందుచేత ఈ వ్యూహానికి కాలం చెల్లే సమయం దగ్గరపడింది.

## క్యాన్సర్ బాధితుడికి బీఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం



మేడిపల్లి, జూన్ 20 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్ డివిజన్ స్వరూప్ నగర్ కాలనీలో నివసిస్తున్న శ్రీలక్ష్మి తన భర్త విజయ్ కుమార్ కు క్యాన్సర్ వచ్చి గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని స్వరూప్ నగర్ కాలనీ అధ్యక్షులు కృష్ణమాచారి బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డికి తెలియజేయగా లక్ష్మారెడ్డి స్పందించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు అన్య బాలకృష్ణ, గజ్జల సత్యరాజ్ గౌడ్, ప్రదీప్ కుమార్ రెడ్డి, సతీష్ చారి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్య దినోత్సవం




తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి నియోజకవర్గం లోని బషీరాబాద్ మండలంలోని పర్వత్ పల్లి గ్రామాలలో మంగళవారం రోజు విద్య దినోత్సవం సందర్భంగా తాండూర్ ఎమ్మెల్యే శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి గ్రామంలో ఎనిమిది తొమ్మిది పదవ తరగతిలో డిజిటల్ క్లాస్ ను ప్రారంభించారు. అదేవిధంగా రీడింగ్ రూమ్స్ గ్రంథాలయాలను కూడా ప్రారంభించారు. ఇదే విధంగా మండలంలోని కరనకోట మండల కేంద్రంలో కూడా డిజిటల్ రూమ్ లో రీడింగ్ రూమ్ ప్రారంభించారు విద్యను అభివృద్ధి చెందడానికి డిజిటల్ క్లాస్ రూమ్ లను గ్రంథాలయంలో అందుబాటులోకి తెచ్చిన దాన్ని ఆయన తెలిపారు. ఎంపీడీవో రమేష్ ఎం ఈవో మైపాల్ రెడ్డి పరమా బేగం టిఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజు గౌడ్ సర్పంచ్ వీణ ఎంపీడీవో శివకుమార్ నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్లో ఫ్లెక్సీలను తొలగించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని బీజేపీ నాయకుల్ను వినతి



మేడిపల్లి, జూన్20 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాల పేరుతో గత 18 రోజులుగా ఉప్పల్లో అధికార పార్టీ విచ్చలవిడిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకొని ఉండడాన్ని మరియు కొన్ని చోట్ల ప్రమాదకరమైన స్థితిలో ఉన్న ఫ్లెక్సీలు తొలగించాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది, అధికార పార్టీకి ఒక న్యాయం ప్రతిపక్షాలకు ఒక న్యాయంగా జిహెచ్ఎంసి వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఉప్పల్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు రెడ్డిగారి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో డీసీని కలిసి ఫ్లెక్సీలను తొలగించాలని బీజేపీ నాయకులు మెమొరండం అందజేశారు. అదేవిధంగా డివిజన్లోని అనేక రకాలైన సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. తరువాత వాటర్ బోర్డు జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్ ను కలిసి పలు కాలనీ, బస్తీల లోని మంచి నీటి సమస్య, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలన వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. భారత్ నగర్లోని బస్తీ దవాఖాన ను సందర్శించి అక్కడ సదుపాయాలు, రోగులకు సరైన వైద్యం అందుతుందా లేదా అని వాకబు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీజేపీ సీనియర్ నాయకులు మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్ , రావుల బాలక్రిష్ణ గౌడ్ , డాక్టర్ శిల్పా రెడ్డి , రేవెల్లి రాజు, మర్నిని ఫణిందర్, సింగారం కార్తీక్, ఎల్లగొని ప్రకాష్ గౌడ్, ఈగ లక్ష్మీనారాయణ ముదిరాజ్, తీగ విట్టల్ రావు, గౌరిగే వెంకటేష్ కురుమ, వర్కల రాజేందర్ గౌడ్,గుండె పుణెన్దెర్ తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నంలో ఘనంగా విద్యా దినోత్సవం



శంకరపట్నం జూన్ 20 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం దశాబ్ది ఉత్సవాలలో బాగంగా పాఠశాలల్లో విద్యా దినోత్సవం నిర్వహించారు. కొన్ని పాఠశాలల్లో ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించారు. విద్యార్తులకు పాఠశాల యూనిఫారం , నోటు పుస్తకాలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల చైర్మన్లు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మక విద్య: ఎంపీపీ కర్నె శివప్రసాద్





చేవెళ్ల జూన్ 20, (ప్రజాపాలన): తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈరోజు విద్యా దినోత్సవాన్ని ఊరెల్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలోసర్పంచ్ జహంగీర్ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు ప్రభాతభేరి నిర్వహించి, పథక ఆవిష్కరణను చేసారు. అనంతరం గ్రామ సర్పంచ్ జహంగీర్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కర్నె శివప్రసాద్ విద్యార్థులకు నూతన పాఠ్యపుస్తకాల పంపిణీ చేయడం జరిగింది. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 8, 9 మరియు 10 తరగతులకు ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డులను మంజూరు చేయగా, డిజిటల్ తరగతి గదిని గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఉపాధ్యక్షులు కర్నె శివప్రసాద్ మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలలో అన్ని మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను సకల సౌకర్యాలతో తీర్చిదిద్దడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామ సర్పంచ్ మహమ్మద్ జహంగీర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన, నిష్ణా తులైన ఉపాధ్యాయులు ఉన్నారని విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడానికి వారు శ్రమిస్తున్నారని అన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సునిగంటి విట్టలయ్య, ప్రాథమిక పాఠశాల చైర్మన్ సత్తయ్య, ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చిత్తనూరి రాజు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ్ కుమార్ లతోపాటు ఉపాధ్యాయులు అక్బర్,కృష్ణ ప్రకాష్ రెడ్డి, శ్రీశైలం, నర్మదా చాముండేశ్వరి, సుహాసిని, శ్రీలత, రాంచందర్ ప్రవీణ్, ఇమాంషా , తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులు అందరు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి

**జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు , అడిషనల్ కలక్టర్ మొగిలి స్నేహ లత**





బోనకల్, జూన్ 20 ప్రజా పాలన ప్రతినిధి:తెలంగాణా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో బాగంగా మంగళవారం జరుపుకుంటున్న తెలంగాణా విద్య దినోత్సవము సందర్భంగా విద్యా దినోత్సవ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, అడిషనల్ కలక్టర్ మొగిలి స్నేహ లత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల పరిధిలోని కలకోట ప్రభుత్వ పాఠశాల లో జరుగుతున్న కార్యక్రమాలకు వారు హాజరై నూతనంగా మన ఊరు – మన బడి కార్యక్రమం లో బాగంగా నూతనం గా నిర్మించుకున్న అదనపు తరగతి గదులను,వంటశాల మౌళిక వసతులను పిల్లలకు టీచర్స్ కు నూతన బల్లలు మంచి నీళ్ళ ట్యాంక్ ను ప్రారంబించారు. అనంతరం పిల్లలకు పాఠ్య పుస్తకాలను అందజేసారు. ప్రభుత్వం పిల్లలకు పాఠశాలలో రాగి జావా అందిస్తున్న క్రమంలో మంగళవారం పిల్లలకు రాగి జావా ను అందజేశారు. ఈ సంధర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఎన్నో రంగాలలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందిందని దానిలో భాగంగా విద్యారంగం మరింత అభివృద్ధి పరుగులు పెడుతుందని మన ఊరు మనబడి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ ఏర్పడిందని విద్యా రంగానికి పెద్ద పీట వేస్తున్నటువంటి రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, కలకోట గ్రామ సర్పంచ్ యంగల దయామని, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, నాయకులు కొనకంచి నాగరాజు, కిన్నెర పాపారావు, తమ్మారపు బ్రహ్మయ్య వివిధ హొదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**మంత్రి చామకూర మల్లారెడ్డి**





మేడిపల్లి, జూన్20 (ప్రజాపాలన ప్రతినిధి):ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కార్మికశాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మేడిపలిలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో తెలంగాణ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి మల్లారెడ్డి పాల్గొని మేయర్ జక్క వెంకట్ రెడ్డి, 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలో రూ 30లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు గదులను మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. అనంతరం మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూవిద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో మన ఊరు మనబడికి కృషి చేసిన నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్, పుస్తకాలను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే జానపద నృత్యాలతో అలరించారు..తదనంతరం పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా శాలువతో సన్మానించి, పూలబొకేలను అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ దుర్గా దయాకర్ రెడ్డి, డిఇఓ, మున్సిపల్‌మిషనర్,అధికారులు, కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు, మహిళా నాయకురాళ్లు, నాయకులు పెద్దలు 25వ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మరియు కాలనీల వాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## విద్యార్థి మృతికి కారణమైన వారిపై పై చర్యలు తీసుకోవాలి

**మంచిర్యాల జిల్లా ఐక్య విద్యార్థి సంఘాలు డిమాండ్**



మంచిర్యాల టౌన్, జూన్ 20, ప్రజాపాలన : ఉత్సవాల పేరుతో విద్యార్థి మృతికి కారణమైన అధికారులు ప్రభుత్వం పై చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐక్య విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులను భగ భగ మండుతున్న ఎండల్లో తిప్పుతూ అధికార పార్టీ నాయకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని అన్నారు. మంగళవారం రోజు జరిగిన విద్యా పండగ ర్యాలీలు పాఠశాల విద్యార్థులతో నిర్వహించాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించడంతో హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం మర్రిపల్లి గూడెం లో ర్యాలీ తీస్తుండగా ప్రమాదవశాత్తు పాఠశాల విద్యార్థి ఇనుగాల ధనుష్ (10) మరణించడం చాలా బాధాకరమని ఈ ఘటనకు పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించి సంబంధిత అధికారులు అధికారులకు ఆదేశాలు ఇచ్చిన ప్రభుత్వం పై హైకోర్టు సుమోటోగా కేసు నమోదు చేసి చర్యలు తీసుకొవాలని అన్నారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వమే ఆదుకొని న్యాయం చేయాలని ఐక్య విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేశారు. లేని యెడల పలు ఆందోళన కార్యక్రమాలు చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జుమ్మిడి గోపాల్ జాగిరి రాజేష్‌రేగుంట క్రాంతి ఎస్ కె సల్మాన్ పాషా బచ్చలి ప్రవీణ్ పూరేళ్ళ నితీష్ మహేష్ బచ్చలి అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు..: శాస్త్రవేత్త చెన్ను నరేష్..



తల్లాడ, జూన్ 20 (ప్రజా పాలన న్యూస్):దేశంలో ఎంతోమంది మేధావులను తయారుచేసిన కరా?నాయే ప్రభుత్వ పాఠశాలలని భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ(డి ఆర్ డి ఓ) శాస్త్రవేత్త చెన్ను నరేష్ అన్నారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా విద్య దినోత్సవ వేడుకలను మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రేరణ కోసం ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసాన్ని మొదలుపెట్టి,నేడు డి ఆర్ డి వో లో శాస్త్రవేత్తగా కొనసాగుతున్న చెన్ను నరేష్ ను ప్రత్యేక అతిథిగా పాఠశాల యాజమాన్యం ఆహ్వానించింది. పాఠశాల యాజమాన్యం ఆహ్వానాన్ని మన్నించి ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర గ్రామంలో నిరక్షరాస్యులైన రైతు కుటుంబంలో జన్మించిన తను చిన్నతనంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని విద్యను అభ్యసించానని తెలిపారు.చిన్నప్పటినుంచి అబ్దుల్ కలాం స్ఫూర్తితో శాస్త్రవేత్త కావాలని ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ప్రణాళిక బద్ధంగా లక్ష్యసాధన కోసం కష్టపడ్డానని ఆయన తెలియజేశారు.విజయం సాధించాలంటే విద్యను ఇష్టపడి,కష్టపడుతూ చదవాలని నిర్ణయించుకుని తాను అనుకున్న లక్ష్యసాధన కోసం అవసరమైన సమాచారాన్ని సేకరించి ముందుకు సాగానని ఆయన తెలిపారు.తన లక్ష్యసాధనలో తాను 9,10 తరగతులలో విద్యను అభ్యసించిన అరుణోదయ అధినేత,తన గురువైన రమేష్ బాబు ప్రోత్సాహంతో ఈసీఈ లో డిప్లొమా పూర్తి చేసి 20 సంవత్సరాలకే భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ లో టెక్నికల్ ఆఫీసర్ గా మొదటి ఉద్యోగ బాధ్యతలు చేపట్టానని ఆయన అన్నారు.ఉద్యోగ ప్రస్థానంలో కూడా ఉత్తమ సాంకేతిక బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డులు దక్కించుకున్నాను అని ఆయన తెలియజేశారు.అనంతరం పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు శాస్త్రవేత్త చెన్ను నరేష్ ను సత్కరించి,సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్,సొసైటీ చైర్మన్,పాఠశాల విద్య కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలంగాణ విద్యా దినోత్సవం



మధిర జూన్ 20 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో.తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల,తెలంగాణ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఏ ఎల్ ఎన్ శాస్త్రి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీ కే.రవికుమార్, శ్రీమతి జి. అరుణ, డాక్టర్ ఎస్. ఇందిర, డాక్టర్ పి. సుజాత జి .అఫ్జల్, రవికుమార్, హరినాథ్ బాబు, పుణ్యవతి, సునీల్, నాగలక్ష్మి పాల్గొన్నారు. తెలంగాణ విద్యా దినోత్సవం లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర అభివృద్ధికి సహకరిస్తున్న పెద్దలు, శ్రేయోభిలాషులు, హితులు, సన్నిహితులు అందరికీ కూడా కూడా కళాశాల తరఫున సన్మాన కార్యక్రమం నిర్మించబడింది. ఈ కార్యక్రమంలో శ్రీ మాధవరపు నాగేశ్వరావు , ఎస్ లక్ష్మీపతి రావు కృపానందం , మేడం, కోటి రెడ్డి , చెడే శ్రీనివాస్ , పోలే సుధాకర్, సంగమేశ్వర రావు ఇమ్మడి శ్రీను, ఎస్ ఉమామహేశ్వరరావు, వరదరాజన్ జి. చందర్ రావు, పి. దేవ ప్రియుడు, నారాయణరావు కే. వెంకటేశ్వరరావు, ఎం.అశోక్ కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో వారు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఏ ఎల్ ఎన్ శాస్త్రి సందర్భంవారుమాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిర అభివృద్ధి పథంలో నడుస్తుందని ఈ కళాశాలలో ప్రస్తుతం దోస్త్ ద్వారా అడ్మిషన్లు జరుగుతున్నాయని, విద్యార్థులందరూ కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకొని కళాశాలలో అడ్మిషన్ పొందాలని తెలియజేశారు. సన్మాన గ్రహీతలు అందరూ కూడా కళాశాల అభివృద్ధికి తాము చేస్తున్న కృషిని కొనసాగిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## నేతకాని సంఘ గ్రామ అధ్యక్షుడిగా గొల్లిపెల్లి తిరుపతి



శంకరపట్నం జూన్ 20 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో మంగళవారం నేతకాని కుల సంఘం గ్రామ అధ్యక్షుడిగా గొల్లిపెల్లి తిరుపతి ఎన్నుకున్నట్లు నేతకాని సంఘ సభ్యులు తెలియజేశారు. సంఘం ఉపాధ్యక్షులుగా గోదారి రాజు, గొల్లిపేల్లి శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీగా దుర్గం మారుతి, కోశాధికారిగా తాళ్లపల్లి సుమన్, కార్యదర్శులుగా బండారి రాజు, బండారి వెంకటేష్, సహాయ కార్యదర్శిలుగా గొల్లపల్లి రాజయ్య, గొల్లపల్లి చంద్రయ్య, అక్కెపెల్లి లంబయ్య, కార్యవర్గ సభ్యులుగా దుర్గం రవి, బండారి సారయ్య, దుర్గం జగదీష్, బాడిశే లింగయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు తిరుపతి మాట్లాడుతూ, తన పైన నమ్మకంతోని నా నియామకానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. నేతకానీ కుల సంఘ సమస్యల పరిష్కారానికై అందరికీ అందుబాటులో ఉంటూ నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



బోనకల్, జూన్ 20 ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు మంగళవారం సిపిఎం బృందం హాజరై ఉపాధి హామీ కార్మికుల సౌకర్యాల గురించి వాళ్ల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు గుగులోతు పంతు, మండల కమిటీ సభ్యులు గుగులోతు నరేష్, తెల్లాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధి హామీ సమస్యలు తో పాటు ఇతర సమస్యలైన ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డ్స్, పెన్షన్లు తదితర సమస్యలు ఉన్నవారు ఈనెల 22వ తారీకు ఎండిఓ కార్యాలయం వద్ద నిర్వహించే నిరసన కార్యక్రమానికి తరలిరావాలని సూచించారు. అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మాజీ సర్పంచ్ , సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు భూక్య జాలు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఉప్పర శ్రీను, నాయకులు గద్దే రామారావు పాల్గొన్నారు.

## పుల్కల్ మండలం లో శంఖు స్థాపన చేసిన శిలాఫలకం దిమ్మె ధ్వంసం



హైదరాబాద్ 20 జూన్ ప్రజాపాలన: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుల్కల్ మండలం నూతన భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన దిమ్మె ను కూల్చి వేశారు. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల కేంద్రంలో ఒక కోటి యాబది ఆరు లక్షల అంచనా విలువతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణానికి మంజూరు అయిన విషయం తెలిసిందే. అయితే గత సంవత్సరం డిసెంబర్ నెల 24వ తేదీన పిహెచ్.సి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన స్థానిక శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రస్తుతం భవన నిర్మాణ పని ప్రగతిలో ఉన్నది. పుల్కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఉన్న చెట్లను చెట్ల కాంట్రాక్టర్ నరికి వేశాడు. చెట్లను నరికే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా చెట్లను నరుకుతున్న సమయంలో పక్కనే నూతనంగా శంఖు స్థాపన చేసిన శిలాఫలకం దిమ్మె పైన చెట్టు పడడంతో శిలాఫలకం దిమ్మె ముక్కలు గా విరిగి కింద పడిపోయింది. చెట్లను నరికే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలననే శంఖు స్థాపన చేసిన శిలాఫలకం దిమ్మె విరిగి పోయిందని పలువురు నాయకులు అభిప్రాయపడుతున్నారు. శంఖు స్థాపన చేసిన శిలాఫలకం దిమ్మె ను చెట్లను నరికే కాంట్రాక్టర్ కూల్చి నందుకు సదరు కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. అంతే కాకుండా ఆ కాంట్రాక్టర్ శంఖు స్థాపన చేసిన శిలాఫలకం దిమ్మె ను పునః నిర్మాణం చేయించి ఇవ్వాలని కోరారు.

## ఎర్రుపాలెం మండలంలో పలు కార్యక్రమంలో పాల్గొన్న లింగాల కమల్ రాజ్..



ఎర్రుపాలెం జూన్ 20 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ విద్య దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఎర్రుపాలెం మండలంలో సోమవారం అనేక కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు విద్యారంగంలో తెలంగాణ సాధించిన విజయాలపై సభలో మాట్లాడారు. మొదటిగా పెద్ద గోపారం గ్రామంలో పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు . అనంతరం పెద్ద గోపారం, మినవోలు, నూతనంగా మన ఊరు మన బడి కార్యక్రమంలో నిర్మించుకున్న అదనపు తరగతి గదులను వంట శాల మౌలిక వసతులను పిల్లలకు నూతన పబల్లాలను, మంచినీటి ట్యాంక్ ను ప్రారంభించారు , ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎన్నో రంగాలలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందిందని విద్యారంగంలో మరింత అభివృద్ధి పరుగులు పెడుతుంద న్నారు. గురుకుల స్కూలు ద్వారా మరియు మన ఊరు మనబడి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ ఏర్పడిందని కేసీఆర్ విద్యారంగానికి పెద్దపీటు వేస్తున్నారని వ్యాఖ్యానించారు . ప్రజలందరూ కూడా కేసీఆర్ కు మరొకసారి మీ అండదండలు ఎంతైనా అవసరమని సూచించారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో తిరుమల చారి , ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎస్ఐ ఎం సురేష్ , ఎంపీపీ దేవరకొండ శిరీష , ఏఎంసి చావా రామకృష్ణ కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి కిషోర్ బాబు, ఎర్రుపాలెం ఎంపీటీసీ మస్తాన్వలి , విద్యార్థులు , తల్లిదండ్రులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు .

## సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన చావ..



ఎర్రుపాలెం జూన్ 20 (ప్రజాపాలన ప్రతినిధి): మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీలో ఎంపీపీ నిధులతో నాలుగు లక్షల రూపాయల సిసి రోడ్డుకు సోమవారం శంకుస్థాపన చేసిన చావా రామకృష్ణ. మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నటువంటి ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం. అనేక అభివృద్ధి పనులు చేయటానికి తమ వంతు సహాయ సహకారాలు అందజే అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష , స్థానిక సర్పంచి మొగిలి అప్పారావు, మహిళా మండలి అధ్యక్షురాలు పులి శిరీష , దేవరకొండ రవి, దేవరకొండ చిరంజీవి, గుడేటి , బాబురావు, ప్రభాకర్ రావు, నాగేశ్వరావు, తదితరులు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు విరివిగా పాల్గొన్నారు.

## యాచారం మండలంలో కంటి వెలుగు కార్యక్రమం సంపూర్ణం: డా.ప్రియాంక తాల్క



హైదరాబాద్ 20 జూన్ ప్రజాపాలన: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు 2.0 కార్యక్రమం జనవరి 18వ తేదీ న ముఖ్యమంత్రి కె . చంద్రశేఖర్ రావు ఖమ్మం లో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని అన్ని జిల్లా లలో జిల్లా మంత్రులు స్థానిక శాసనసభ్యులు జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు నాయకుల ఆద్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కంటి వెలుగు కార్యక్రమం ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక వైద్య అధికారి డాక్టర్ ప్రియాంక తాల్క మాట్లాడుతూ...కంటి వెలుగు కార్యక్రమాన్ని జనవరి 19వ తేదీ నుండి జూన్ నెల మూడవ వారం వరకు యాచారం మండల పరిధిలో రెండు బృందాలు సేవలను అందించినట్లు తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలు అధికారుల ముఖ్యంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మొదలగు అందరి సహాయ సహకారంతో కుంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలలో లబ్దిదారులకు స్క్రీనింగ్ చేశామన్నారు. ఇందులో పురుషులు, స్త్రీలు, వృద్ధులు దివ్యాంగులు ఉన్నారన్నారు. రీడింగ్ గ్లాసెస్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ కూడా అందించడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్ లు ఎంపిటిసిలు కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ కోసం విరివిగా కృషి చేశారని తెలిపారు. యాచారం మండల తహసిల్దార్, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు మండల ప్రజలకు జిల్లా కలెక్టర్ పై అధికారులకు కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున వైద్య ఆరోగ్య శాఖ తరపున డాక్టర్.ప్రియాంక తాల్క ధన్యవాదాలు తెలిపారు. క్యాంపు టీం లీడర్ ,ఆరోగ్య పర్యవేక్షణాధికారి , ఆప్టోమెట్రిస్ట్ , డేటా ఆపరేటర్, ఎ.ఎన్.ఎం లు, ఆశా వర్కర్లు కు కంటి వెలుగు కార్యక్రమంను విజయవంతం చేసిన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా నారా భవనేశ్వరి జన్మదినవేడుకలు





మధిర జూన్ 20 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం , టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు , లిమల్లాది హనుమంతరావు, చెరుకూరి కృష్ణారావుల వారి ఆధ్వర్యంలోలి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు కుమార్తె, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి, లెజెండరీ హీరో బాలకృష్ణ సోదరి," తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు మాతృమూర్తి నారా భువనేశ్వరి జన్మదిన సందర్భంగాలీ ముందుగా పార్టీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలతో నివాళి అర్పించి తదుపరి కేక్ కట్ చేసి, జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. పార్టీకి సేవలు అందిస్తున్న మహిళలు రాష్ట్ర మహిళా కార్యదర్శి మేడేపల్లి రాణి, కౌన్సిలర్ వీరమాచినేని నాగ సులోచన, సీనియర్ నాయకురాలు మన్నేపల్లి రత్నకుమారి, కోనేరు రాణి లకు చీర, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ లిరాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఈ సందర్భంగా వారులి మాట్లాడుతూ–హెరిటేజ్ ఫుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ గా , ఎన్టీఆర్ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ గా, అనే సేవలు అందించారు అని కొనియాడారు. ఇలాగనే అనేక సేవా కార్యక్రమాలు చేయాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం లిరాష్ట్ర ఐటీడీపీ జనరల్ సెక్రెటరీ వేమూరి సునీల్ కుమార్‌లి సౌజన్యంతో మధిర ఆర్.కె.ఫౌండేషన్ లోని అనాధలకు అన్నదానం, పండ్లు పంచడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్.కె.ఫౌండేషన్ నిర్వాహకులు డోర్నాల రామకృష్ణ, జ్యోతి దంపతులను డా.రామనాథం సన్మానించారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు, మధిర రూరల్ మండల్ కన్వీనర్ మారేడు పుల్లారావు, రాష్ట్ర నాయకులు మైనేడ్ జగన్మోహన్రావు, కౌన్సిలర్లు వంకాయలపాటి వెంకట నాగేశ్వరావు, సీనియర్ తెలుగుదేశం నాయకులు గడ్డం రమేష్, వట్టికొండ మోహన్రావు, మేడా వెంకటేశ్వరరావు, పాశం రామనాథం, నాగులవంచ శ్రీనివాసరావు, వాసిరెడ్డి ఈశ్వర్, గొల్లమండల ఏసోబు, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా దినోత్సవం విజయవంతం: ఎంఎల్ఏ చంటి



హైదరాబాద్ 20 జూన్ ప్రజాపాలన: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 2 వ తేదీ నుండి 22 లో తేదీ వరకు రోజు వారి కార్యక్రమాలతో ప్రణాళిక తయారు చేసి అదే క్రమంలో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనిని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా రోజు వారీ కార్యక్రమాలను వివిధ శాఖల అధికారులు ఆయా జిల్లా పరిపాలనా అధికారుల సారథ్యంలో మంత్రులు ప్రజా ప్రతినిధులు నాయకులు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో జూన్ 20వ తేదీన విద్యా దినోత్సవం రాష్ట్రంలో ఘనంగా నిర్వహించారు . సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గ పరిధిలో రాయికోడ్ మండలంలోని రాయిపల్లి సి, ఇటికేపల్లి పాఠశాలలో విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల మరమ్మత్తు పునః నిర్మాణం చేసి ఆందోల్ నియోజకవర్గ శాసనసభ్యులు చంటి క్రాంతి కుమార్ చేతులమీదుగా ఈ రోజు పాఠశాల పునః ప్రారంభం చేశారు. మన ఊరు మన –బడి, మన బస్తి –మన బడి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతగా పాఠశాలలను నూతనీకరించారు. పాఠశాల భవనాలకు తగిన మరమ్మతులు చేసి తరగతి గదులను ఆధునీకరించారు. విద్యార్థులు కూర్చో డానికి డెస్క్ లు ఉపాధ్యాయులకు టేబుల్ కుర్చీలు గ్రీన్ చాక్ బోర్డు , మూత్ర శాలలు అదనపు గదుల నిర్మాణం, హైస్కూల్ లో డైనింగ్ హాల్, ప్రహారీ గోడ, వంటి పాల, త్రాగు నీరుతదితర సౌకర్యాలను ప్రభుత్వం మన ఊరు మన బడి పథకం ద్వారా ఏర్పాటు చేశారు. ముఖ్య మంత్రి కేసీఆర్ ఆద్వర్యంలో విద్య కోసం అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాయికోడ్ మండల జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక సభ్యుడు, స్థానిక సర్పంచ్ లు విద్యా కమిటీ చైర్మన్ లు, ప్రధానోపాధ్యాయులు , ఆందోల్ పంచాయతీ రాజ్ డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్.కురుమయ్య , రాయికోడ్ మండల అసిస్టెంట్ ఇంజనీర్ శశికుమార్ విద్యార్థులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విద్యా దినోత్సవం విజయవంతం చేశారు.

## ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాల అమ్మకాన్ని నిరసిస్తూ ఎచ్ ఆర్ డి పాఠశాల ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా



ఇబ్రహింపట్నం జూన్ తేది 20 ప్రజాపాలన ప్రతినిధి భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ)లి ఇబ్రహీంపట్నం జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలోని హెచ్ఆర్డి స్కూల్ ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఏ ఫ్ ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మస్కు చరణ్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో పుస్తకాల ఇష్టానుసారంగా పుస్తకాలతో దందా చేస్తున్నారని అన్నారు . అనంతరం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలలో లోలోపల అమ్ముతున్న పుస్తకాలను బయటికి తెచ్చి హెచ్ఆర్డి పాఠశాల ముందు ఆందోళన చేపట్టారు. ప్రైవేటు పాఠశాలలో పుస్తకాలు అమ్మడం విద్య హక్కు చట్టం నిబంధనలకు విరుద్ధమని విద్యని వ్యాపారమయం చేస్తూ ప్రైవేటు పాఠశాలలు దందా లు కొనసాగిస్తున్నాయని ఎన్నిసార్లు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని అన్నారు . ఆందోళన చేపట్టిన విద్యార్థి సంఘాల నాయకులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రైవేటు పాఠశాలల పుస్తకాల దందాను ఆపాలని అదేవిధంగా అధిక ఫీజులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులను పోలీసులు అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష కార్యదర్శులు ఏర్పుల తరంగ్ , మద్దెల శ్రీకాంత్. నాయకులు లక్ష్మణ్ , వర్షిత్ , విక్రమ్ , రాకేష్ , మహేష్, తదితరులు పాల్గొన్నారు..

## పుస్తకాలను పంపిణీ చేసిన సర్పంచ్ తూము శ్రీనివాసరావు..



తల్లాడ, జూన్ 20 (ప్రజాపాలన న్యూస్): తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవాలను మండలంలోని నూతనకల్లు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు యూనిఫామ్స్ తో పాటు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యతోపాటు దుస్తులు, నోట్ పుస్తకాలు అందించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వరరావు, వైరా మార్కెట్ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, కళ్యాణపు వెంకటయ్య, కళ్యాణపు శ్రీనివాసరావు, ఎస్ఎంసి చైర్మన్ శెట్టిపల్లి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య..

### అన్నారుగూడెం సర్పంచ్ మారెళ్ళ మమత..



తల్లాడ, జూన్ 20 (ప్రజాపాలన న్యూస్): ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత అన్నారు. మంగళవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆమె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకలకు హాజరై మాట్లాడారు. అన్నారుగూడెం పాఠశాలకు ఉత్తమ అవార్డు రావడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం పేద విద్యార్థులకు అనేక సౌకర్యాలను కల్పిస్తుందని, విద్యార్థులు కూడా మంచిగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాలలో సర్పంచిని విద్యార్థులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమేష్, ఉపాధ్యాయులు మాదినేని నరసింహారావు, సెక్రెటరీ పొరళ్ళ వేణు, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.లి

## చుక్కమ్మకు నివాళులర్పించిన సర్పంచ్ మారెళ్ళ మమత..



తల్లాడ, జూన్ 20 (ప్రజా పాలన న్యూస్):తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి చుక్కమ్మ మంగళవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, నాయకులు ఎల్లంకి వెంకటయ్య, గుమ్మా వల రాజు, చీకటి వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## నూతన గ్రంథాలయం ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య





ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 20 ప్రజాపాలన ప్రతినిధి :చిత్తాపూర్ గ్రామంలో గ్రంథాలయం ప్రారంభోత్సవం చేయనైనది దీనికి మంచి రెడ్డి కిషన్ రెడ్డి గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి సహకారంతో గ్రామంలో గ్రంథాలయం ప్రారంభోత్సవం చేయబడినది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య ఎంపిడిఓ శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ బొడ్డు నాగరాజుగౌడ్ ఎంపీటీసీ సభ్యులు సుకన్య శేఖర్ రెడ్డి ఉపసర్పంచ్ రేణుక రవి వార్డు సభ్యులు శ్రీనివాస్ చంద్రయ్య ధనలక్ష్మి ప్రత్యేక అధికారి సంతోష, రావుల జంగయ్య, కృష్ణ, మల్లేష్, ఐకెపి స్వప్న, శివరాణి, యాదయ్య, శివ, తదితరులు పాల్గొన్నారు.

# మధిర మునిసిపాలిటీలోని పలు కాలనీలలో హత్ సే హత్ జోడో కార్యక్రమం



మధిర జూన్ 20 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కాలనీ లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల ఆర్థిక సహాయం రెండు లక్షల రైతు రుణమాఫికాంగ్రెస్ ప్రభుత్వంలోకి రాగానే 500 లకే గ్యాస్ సిలిండర్ఖమ్మం లో ముగింపు సభ లో పాల్గొని విజయవంతం చేయాలనిమధిర ఎస్సీ కాలనీ 11, 12, 22 డివిజన్లో హాథ్ సే హాథ్ జోడోయాత్రకి సిఎల్పీ నాయకులు,శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క హాజరయ్యారు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిరియాల వెంకటరమణ గుప్తాలి ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో ప్రతీ గడప గడపకు పర్యటిస్తూ ప్రజలతో మమేకమై చేయి చేయి కలుపుతూ ప్రతి గడపను తడుతూ రాహూల్ గాంధీ సందేశాన్ని అందజేస్తూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని వారి చేతిలో చేయి వేస్తూ ముందుకు సాగారుఈ సంధర్భంగా నందినీ విక్రమార్క ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ.... టిఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారాన్ని దక్కించుకొని ప్రజల సంక్షేమాన్ని తుంగలో తొక్కారని బిఆర్ఎస్ పై వారువిరుచుకుపడ్డారు.దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని ఇయ్యలేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ఇయ్యలేదన్నారు. రైతు రుణమాఫీ చేస్తామని మోసం చేశారు.అలాగే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా, ప్రభుత్వ అక్రమాలుతో నోటిఫికేషన్లు రద్దు చేస్తూ వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు.ఇకపై మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ మీకు అండగా భట్టి విక్రమార్క ఉంటారనీ,మీకోసం మండుటెండల్లో 50ళీ ఎండల్లో ఎండుతు,వానకు తడుస్తూ పాదయాత్ర చేస్తున్నారని ఎవరూ అదైర్య పడవద్దని భట్టి విక్రమార్క మీ అందరికీ ధైర్యం చెప్పమన్నారనీ అన్నారు.ప్రతి సంక్షేమ పథకాన్ని కాంగ్రెస్ నిర్వర్తిస్తుందని, త్వరలో రాజన్న రాజ్యం రావాలని అందుకు మన అందరం కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు కష్టాల్లో ఉన్నారని ప్రభుత్వ నిర్లక్ష్యంతో సంక్షేమ పథకాలు అమలు కాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రతి గడప గడపకు తిరుగుతూ భవిష్యత్తులో కాంగ్రెస్ అధికారంలో వస్తుంది అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందని తెలియజేశారు.బిఆర్ఎస్ పాలనతో విసుగు చెందిన రాష్ట్ర ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వారి కష్టాలకు భరోసా ఇస్తూ భట్టి విక్రమార్క 1300కిలోమీటర్లు పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తూ వస్తున్నారని, ఖమ్మం జిల్లా నడి గడ్డపై ముగింపు సభ ఉంటుందనీ దానికి ప్రతీ డివిజన్ నుంచి వందల సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ భవిష్యత్తులో రాబోయేది రైతురాజ్యమని ప్రజల్లో ఉత్సాహం నింపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిచావా వేణులి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరం శెట్టి కిషోర్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లిరంగా హనుమంతరావులి మున్సిపాలిటీ కౌన్సిలర్ లికోన ధని కుమార్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిదారా బాలరాజులి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లితూమాటి నవీన్ రెడ్డిలి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్లి ఐ.ఎన్.టి.యు సి మండల అధ్యక్షుడు లికోరంపల్లి చంటిలి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు లిబాణావత్ వెంకటరమణ నాయక్లి పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు లిషేక్ బాజీలి సోషల్ మీడియా కోఆర్డినేటర్ లిషేక్ జహంగీర్లి బీసీ సెల్ అధ్యక్షుడు లిబిట్రా ఉద్దండయ్యలి ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిగద్దల లాలయ్యలి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లికర్నాటి రామారావు, దుంప వెంకటేశ్వర రెడ్డి, పారుపల్లి విజయకుమార్లి డివిజన్ అధ్యక్షులు గద్దల విజయ్, మోదుగు బాబు, పుల్లూరి బాబు, కట్కూరి శ్యామరావు, రూతమ్మ పట్టణ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, బొల్లెద్దు రాజేంద్ర, కోట డేవిడ్, కోట నాగరాజు, ప్రదీప్, మాగం ప్రసాద్, బండారి నరసింహారావు, సంపసాల రామకృష్ణ, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, గద్దం ప్రశాంత్, రాజేష్, నన్నెపోగు శీను, పల్లె పోగు రాజా, చంటి, చింతల శీను, గట్టిగుండే రాజా మొదలగు వారు పాల్గొన్నారు

## సినీ పక్కిలో మహిళ అదృశ్యం



బోనకల్ జూన్ 20 ప్రజా పాలన ప్రతినిధి: సినీ పక్కిలో మహిళ అదృశ్యమైన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మధిర మండలం, ఖమ్మంపాడు కు చెందిన మీరాబి అనే మహిళను గుర్తుతెలియని అగంతకుడు నమ్మించి ముస్లిం మైనార్టీ రుణం ఇప్పిస్తానని బోనకల్ రమ్మని తెలిపాడు. మీరాబి తన మామతో కలిసి ద్విచక్ర వాహనంపై బోనకల్ చేరుకున్నారు. వారితో కొంచెం సేపు సంభాషించిన అగంతకుడు బాధితురాలి మామను మీ కోడలుతో సంతకాలు చేపించి తీసుకు వస్తాను ఇక్కడే ఉండమని చెప్పి బైకుపై మీరాబీని తీసుకినీ వెళ్లాడు. మహిళను తీసుకొని వెళ్ళిన వ్యక్తి ఎంతసేపటికి రాకపోవడంతో కంగారుపడిన బాధితురాలి మామ తన కోడలు మొబైల్ కి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ చేసి ఉన్నది. బాధితురాలిని తీసుకొని వెళ్ళిన వ్యక్తి మొబైల్ కూడా స్విచ్ ఆఫ్ రావడంతో కంగారుపడి బాధితురాలి మామ స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మన్మరి హై స్కూల్ ఆవరణలో విద్యా దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ



తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోస్సవము, దశాబ్ది ఉత్సవాలో భాగంగా "విద్యాదినో స్సవము" ను పురస్కరించుకోని మన్మరి పాటశాలలో విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ నిర్వహించి పాటశాలలో జయశంకర్ సరస్వతి దేవిలా ఫోటోలకి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి జాతీయ జెండాను ఎగుర వేసిన పాటశాల ప్రధాన ఉపాధ్యాయులు దశరథ్ రెడ్డి పాటశాల విద్యార్ధుచే సాస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, విద్యార్థులకు ఆటల పోటీలలో నెగ్గిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది, ప్రభుత్వ పరంగా ఉచితంగా అందిస్తున్న పాట్య పుస్తకాలు విద్యార్థులకు అందివ్వడం జరిగింది.. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దశరథ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మనము కలిసి ఉన్నప్పుడు మన ప్రాంతంలో విద్యా పరంగా నష్ట పోవడం జరిగింది గ్రామ స్థాయి నుండి ప్రభుత్వ బడులకు సరియైన సౌకర్యాలు లేకుండా విద్యార్థులు చాలా ఇబ్బందులు పడ్డారు పుస్తకాలు, బట్టలు, మద్యాన్న బోజనము, మన ఊరు మనబడి లో పాఠశాలలకు డబ్బులు సమకూర్చి ప్రైవేట్ పాటశాలకు దీటుగా ఆధునీకరించి, పాఠశాలలో అన్నీ వసతులు కల్పించి మంచి విద్యాను అందించడానికి కృషి. చేయడం అబినందనీయంలి లిఅన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు దశరద్ రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రయ్య విశ్వనాథం ప్రణీత స్వరూప శ్రీలత హై స్కూల్ చైర్మన్ వెంకటేష్ గ్రామ పెద్దలు చాగంటి నర్సింలు ఎఫ్ ఓ రామకృష్ణ విద్యార్థినీ విద్యార్థులు వాళ్ల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారులి

## టిడిపి,సిపిఎం, బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక



బోనకల్ జూన్ 20 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని పెద్ద బీరవల్లి గ్రామంలో మంగళవారం తెలుగుదేశం ,సిపిఎం , బి ఆర్ ఎస్ పార్టీల నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎనమద్ది నరసింహారావు కుమారుడు ఎనమద్ది వెంకటేశ్వరరావు , రెడ్డిబోయిన వీరబాబు, జమ్ముల నరసింహారావు, గంగుల రాంబాబు, మార్త గోపి, దొంతుబోయిన భద్రయ్య, పంది శ్రీను, ఇండ్ల దావీదు, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ లీడర్ మధిర శాసనసభ్యులు వీరికి కాంగ్రెస్ పార్టీ కండవకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద బీరవల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆళ్ల మోహన్ రావు , గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు ఉనికెల రమేష్, రెడ్డి బోయిన వీరబాబు, లంజపల్లి చలమయ్య తదితరు పాల్గొన్నారు.

## మానవసేవే మాధవసేవ

**ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి**



సైదాపూర్/ ప్రజా పాలన ,మానవసేవే మాధవ సేవగా భావించి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో హర్షనీయమని ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని లస్మన్నపల్లి గ్రామంలో మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీపీ మాట్లాడుతూ.. మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి జగదీశ్వర్ ఇప్పటివరకు లక్షల రూపాయల విలువచేసే సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పేదలకు, అనాధలకు, వృద్ధులకు సేవ కార్యక్రమాలు చేపట్టి వారిలో వెలుగు నింపడం హర్షినియమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టి వారికి ఆసరాగా నిలవాలని ట్రస్టు నిర్వాహకులు జగదీశ్వర్ కు ఆయన సూచించారు. కరోనా సమయంలో సైతం ట్రస్టు ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని వారి సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా 50 మంది వృద్ధులకు 25వేల విలువచేసే చీరలను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాయిత రాములు ,పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, ఉపసర్పంచ్ మ్యాకల మల్లారెడ్డి ,వార్డు సభ్యులు దొనపాటి రమ, మాతంగి వెంకటయ్య మేదరి శిరీష , కోఆప్షన్ సభ్యులు కొట్టే వెంకట్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ స్వరాజ్యం, వివో ఏ శ్రీలత ,వృద్ధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మాటూరుపేటలో ఘనంగా విద్యా దినోత్సవ వేడుకలు



మధిర రూరల్ జూన్ 20 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో మాటూరుపేట గ్రామంలో విద్యా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉదయం ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం పాఠశాలలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇబ్రహీం అధ్యక్షతన గ్రామ పెద్దలు మరియు తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో గ్రామ సర్పంచ్ రావూరి శివ నాగ కుమారి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదవ సంవత్సరంలో అడిగిన సందర్భంగా ప్రభుత్వం అత్యంత వైభవోపేతంగా దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తుంది. దానిలో భాగంగానే ఈ రోజున విద్యాదినోత్సవం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పాఠశాలలో నిర్వహించుకుంటున్నాం. ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేయడానికి,మన ఊరు మనబడిలి ప్రాజెక్టు ద్వారా పాఠశాలలో సకల సౌకర్యాలు కల్పిస్తున్నదని.. పిల్లలకు పుష్టికరమైన మధ్యాహ్న భోజనం కూడా అందిస్తుందని అందరూ దీనిని సద్వినియోగ పరచుకొని పిల్లలను ప్రభుత్వ బడిలోనే చదివించాలని, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు కేవలం ప్రభుత్వ పాఠశాలలోనే ఉంటారని.. మన ఊరి ప్రభుత్వ బడిని కాపాడుకునే బాధ్యత మనందరి మీద ఉందని, ప్రభుత్వ బడులలో మాత్రమే నాణ్యమైన విద్య అందుతుందని తెలియజేశారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు రావూరి రామారావు, ఎస్ఎంసి సభ్యులు తోట నరేష్, పూర్ణయ్య, రమాదేవి, అక్కమ్మ, పుల్లారావు గ్రామ కార్యదర్శి నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు వీరయ్య, నాగరాణి, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బుచ్చిరెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలలోవిద్య దినోత్సవ వేడుకలు



మధిర రూరల్ జూన్ 20 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో బుచ్చిరెడ్డిపాలెం నక్కలగరువు గ్రామంలోతెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగం గా నేడు విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాథమిక పాఠశాల బుచ్చిరెడ్డిపాలెం ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యం లో విద్యార్థులు మరియు గ్రామస్తులచే గ్రామంలో ర్యాలీ చేయడంతదనంతరం పాఠశాల లో జాతీయ ప తా కావిష్కరణ కార్యక్రమంతో పాటు తల్లిదండ్రులతో సమావేశం జరిగింది. ప్రధానోపాధ్యాయులు వి నాగార్జున రావు మన ఊరు –మన బడి ఆవశ్యకత తెలియజేసి మన ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మునగా వెంకట్రావమ్మ, ఎస్ఎం సి చైర్మన్ దేవిశెట్టి భాస్కరరావు, గ్రామ సెక్రెటరీ హేమలత, గ్రామ పెద్దలు వీరబాబు, శ్రీరాములు,దేవిశెట్టి రవి ,దేవిశెట్టి శివకృష్ణ, హనుమయ్య గార్లు , పాఠశాల ఉపాధ్యాయులు సంధ్యాలక్ష్మి, రఫీ,అంగన్వాడీ టీచర్ విజయకుమారి , వర్కర్ సత్యావతి, పంచాయతీ సిబ్బంది శేషగిరిరావు, ప్రసాద్, కుమారి నరసింహారావు,ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి, ఎం డి ఎం వర్కర్స్ మహాలక్ష్మి, భవాని మరియు విద్యార్థుల తల్లిదండ్రులు సౌజన్య, వరలక్ష్మి, అనూష, రేణుక,అదిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## పలు ప్రాంతాల్లో పాఠశాలలో ఘనంగా విద్యా దినోత్సవ వేడుకలు




మధిర రూరల్ జూన్ 20 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా విద్యా సంస్థ దినోత్సవ సందర్భంగా పలు గ్రామాలపాఠశాల యందు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ర్యాలీ చేసుకుంటూ ఊరంతా తిరుగుతూ మన ఊరు మనబడి ఉచిత పుస్తకాల పంపిణీ ఉచిత యూనిఫాం పంపిణీ నాణ్యమైన మధ్యాహ్న భోజనం నూతనంగా రాగిజావ గురించి వివరించుకుంటూ ఊరంతా ర్యాలీగా తిరగ నైనది ర్యాలీ అనంతరం పాఠశాలకు తిరిగి వచ్చి జెండా వందన కార్యక్రమం నిర్వహించడమైనది జండా కార్యక్రమం అనంతరం తల్లిదండ్రులను విద్యార్థులను పాఠశాలలో కూర్చోబెట్టి వారికి పాఠశాలలో జరిగే తొలిమెట్టు కార్యక్రమం గురించి రీడింగ్ కార్యక్రమం గురించి గ్రంథాలయ పుస్తకాల గురించి మరియు టి.ఎల్.ఎమ్ వినియోగించే పద్ధతిని టెక్స్ట్ బుక్స్ లో ఒక వైపు ఇంగ్లీషు రెండవ వైపు తెలుగు భాషలో ఉంటుందని రెండు భాషలు ఉండటం వల్ల విద్యార్థి బాగా అర్థం చేసుకుంటారని జూలై నుంచి సాయంత్రం ట్యూషన్ ప్రారంభం అవుతుందని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో పలు పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ గ్రామ ఎంపీటీసీ పలు గ్రామాల సర్పంచ్ పలు గ్రామాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు గ్రామ వార్డు సభ్యులు పెద్దలు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## పిల్లల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం

**ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి**



సైదాపూర్/ ప్రజా పాలన, తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తే కుటుంబ పెద్దగా తెలంగాణ ప్రభుత్వం పిల్లల భవిష్యత్తు కోసం ఎనలేని కృషి చేస్తున్నదని ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని లస్మన్న పల్లి గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యాదినం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాయిత రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో అనుభవగ్యులైన ఉన్నత విద్య నభ్యసించిన ఉపాధ్యాయులచే బోధన కార్యక్రమం చేపడుతున్నారని అన్నారు. అలాగే పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని కూడా తెచ్చారని తెలిపారు. ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వినియోగించుకుంటున్న ప్రజలు ప్రభుత్వం ఉచితంగా ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న విద్యను తల్లిదండ్రులు ఎందుకు ఉపయోగించుకోవడంలేదని ప్రశ్నించారు. నాణ్యమైన సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, ఉచితంగా పుస్తకాలు ,దుస్తులను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు దూర దృష్టితో ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. పిల్లలు చదువుకునే సర్కార్ బడిలో సకల సౌకర్యాల కోసం ప్రభుత్వం మన ఊరి మనబడి, మనబస్తి మనబడి ,కార్యక్రమాన్ని అమలు చేస్తూ పాఠశాలలను అభివృద్ధి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యూనిఫామ్, పుస్తకాలను ఎంపీపీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కవిత, పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి ,ఉప సర్పంచ్ మ్యాకల మల్లారెడ్డి, వార్డు సభ్యులు మాతంగి వెంకటయ్య ,దొనపాటి రమాదేవి, కోఆప్షన్ సభ్యులు కొట్టే వెంకటరెడ్డి ,విద్యా కమిటీ చైర్మన్ అనూష, అంగన్వాడి టీచర్ స్వరాజ్యం, వివో ఏ శ్రీలత, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కమల్ హాసన్

## 'భారతీయుడు - 2' ఇంట్రెస్టింగ్ అప్ డేట్




లోకనాయకుడు కమల్ హాసన్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియన్ మూవీ భారతీయుడు 2. కొన్నేళ్ల క్రితం రిలీజ్ అయి బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం అందుకున్న భారతీయుడు మూవీ కి సీక్వెల్ గా ఇది తెరకెక్కుతోంది. కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీలో రకుల్ ప్రీత్ సింగ్, సిద్దార్థ, ప్రియా భవాని శంకర్, గుల్షన్ గ్రోవర్, సముద్రఖని, బాబీ సింహా తదితరులు కీలక పాత్రలు చేస్తున్నారు. అనిరుద్ సంగీతం అందిస్తున్న ఈ మూవీ ని లైకా ప్రొడక్షన్స్, రెడ్ జెయింట్ మూవీస్ సంస్థలు గ్రాండ్ లెవెల్లో నిర్మిస్తున్నాయి. మొదటి నుండి అందరిలో భారీ అంచనాలు ఏర్పరిచిన ఈ మూవీ యొక్క షూటింగ్ ప్రస్తుతం వేగంగా జరుగుతోంది. విషయం ఏమిటంటే, తాజా సమాచారం ప్రకారం జూన్ నెలాఖరు నాటికి ఈ సినిమా షూటింగ్ మొత్తం పూర్తయ్యే అవకాశం ఉందట. ఈలోగా డబ్బింగ్, ఇతర పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమాలో భాగమైన సిద్ధార్థ్ తన పాత్రకు డబ్బింగ్ చెప్పడం ప్రారంభించినట్లు ప్రకటించాడు. మొత్తంగా దీనిని బట్టి చూస్తుంటే వీలైనంత త్వరలోనే భారతీయుడు 2 ఆడియన్స్ ముందుకి వచ్చే అవకాశం కనపడుతోంది.

## పవన్ "ఓజి" పై ఇంట్రెస్టింగ్ న్యూస్.!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా చేస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో అయితే యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న పవర్ ఫుల్ యాక్షన్ డ్రామా "ఓజి" కోసం తెలిసిందే.. మరి ఈ సినిమాపై క్రేజీ హైప్ నెలకొనగా ఈ సినిమా క్యాస్టింగ్ పరంగా కూడా ఆడియెన్స్ లో మరింత ఆసక్తి రేపింది. ఇక ఈ సాలిడ్ ప్రాజెక్ట్ విషయంలో అయితే కొన్ని ఇంట్రెస్టింగ్ వార్తలు మెగా కాంపౌండ్ నుంచి తెలుస్తున్నాయి. ఈ చిత్రం పవన్ రోల్ గాంధీ అనే పేరుతో కనిపిస్తుంది అని తెలుస్తుంది. అలాగే నటి శ్రీయ రెడ్డి కి సుజీత్ ఒక పవర్ ఫుల్ పాత్రని అయితే డిజైన్ చేసాడట. పవన్ కి ఒక అన్న పాత్ర ఉంటే శ్రీయ పవన్ వదినగా కనిపించనున్నారని సమాచారం. దీనితో అయితే ఓజి ని సుజీత్ పర్ఫెక్ట్ గా ప్లాన్ చేస్తున్నాడని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి అయితే థమన్ సంగీతం అందిస్తుండగా ప్రియాంక మోహన్ హీరోయిన్ గా అర్జున్ దాస్ ఒక కీలక పాత్రలో అయితే నటిస్తున్నాడు. అలాగే డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

## మెగా ప్రిన్సెస్ కి చిరు.. పవన్‌ల '2' సెంటిమెంట్



మెగాస్టార్ చిరంజీవి మరోమారు తాత అయ్యారు. మెగా ఫ్యామిలీలో మూడవ తరం అడుగు పెట్టడంతో మెగా ఫ్యాన్స్ అంతా కూడా చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి 1:49 కి చరణ్ - ఉపాసన దంపతుల పాప జన్మించింది. పాప జన్మించిన విషయాన్ని తెల్లవారు జామున మెగా ఫ్యామిలీ అధికారికంగా ప్రకటించారు. మెగాస్టార్ చిరంజీవి ఈ విషయమై స్పందిస్తూ.. లిటిల్ మెగా ప్రిన్సెస్ కి స్వాగతం. మీరు ఆశీర్వదించినట్లుగా రామ్ చరణ్ మరియు ఉపాసనలు నన్ను మరోసారి తాతను చేశారు. పాప రాకతో మిలియన్ ల మంది మెగా కుటుంబంతో ఆనందాన్ని పంచుకున్నారు. చాలా సంతోషంగా గర్వంగా ఉందని చిరు ట్వీట్ చేశాడు. అంతే కాకుండా చిరంజీవి ఒక ప్రెస్ నోట్ ను విడుదల చేయడం జరిగింది. అందులో మాకు ఇష్టమైన మంగళవారం నాడు బిడ్డ పుట్టడం ఆనందంగా ఉందని పేర్కొన్నాడు. అంతే కాకుండా పాప శుభ ముహూర్తంలో జన్మించింది.. శిశువు జాతకం అద్భుతంగా ఉందని పేర్కొన్నాడు. ఆ ప్రభావం తప్పకుం డా ముందు ముందు మా ఫ్యామిలీ లో కనిపించబోతుందని చిరు తన ఆనందాన్ని షేర్ చేశారు. ఇక చిరంజీవి పుట్టిన రోజు ఆగస్టు 22 మరియు పవన్ కళ్యాణ్ యొక్క పుట్టిన రోజు సెప్టెంబర్ 2. ఇద్దరు తాతల యొక్క పుట్టిన రోజు రెండు తో ముడిపడి ఉంది. కనుక జూన్ 20న పుట్టిన మెగా ప్రిన్సెస్ తప్పకుం డా గొప్ప జాతకురాలు అవ్వబోతుం ది అంటూ మెగా ఫ్యాన్స్ రెండు సెంటిమెంట్ ను నమ్ముతున్నారు.

## ఆటోరిక్షాలో హీరోయిన్ జర్నీ...ఇంట్లో కార్లు లేవా?




ఇప్పుడేదైనా రొటీన్ కి భిన్నంగా చేయాలి. అప్పుడే మైలేజ్ వచ్చేది. నలుగురుకి తెలిసేది. పోటీ ప్రపంచంలో ఎంతో ఇన్నోవేటివ్ గా వెళ్తే! అంతకంతకు వెలుగులోకి వస్తాం. రోటీన్ గా చేస్తే ఎవరు చూస్తారు? అందుకే దానికి భిన్నంగా వెళ్తేనే జనాల్లోకి వెళ్లేది అనేది కొందరి లెక్క. సరిగ్గా బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధాకపూర్ ఇప్పుడు అలాంటి పనొకటి చేసింది. ఇంట్లో కోట్ల రూపాయల ఖరీదైన కార్లు ఉన్నా! అమ్మడు ఆటోరిక్షాలో జిమ్ కి వెళ్లింది. మూతికి మాస్క్ ధరించి సాధారణ దుస్తుల్లో అభిమానులకు హాయ్ చెబుతూ ఇలా జుహూ ఏరియాలో కనిపించింది. ఆటోలో వచ్చానని సిగ్గు..మొహమాటం లాంటివి పడలేదు. ఈ రకంగా తనలో డౌన్ టు ఎర్త్ క్వాలిటీని బయట పెట్టింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ గా మారింది. అభిమానులు ఏంటి ఇలా ఆటోలో వచ్చింది? అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇంట్లో కార్లు అన్నీ ఏమయ్యాయి? లేక కావాలనే ఆటోలో వచ్చిందా? అంటూ ప్రశ్నిస్తున్నారు. బహుశా శ్రద్ధా కపూర్ ఇలా ఆటో ఎక్కడం ఇదే తొలిసారేమో. ఆటో ఎక్స్ పీరియన్స్ ఎలా ఉందంటూ! అడుగుతున్నారు. హీరోయిన్లే కాదు అప్పుడప్పుడు స్టార్ హీరోలు సైతం ఇలా ఆర్టీసీ బస్సులు..ఆటో జర్నీలు మఫ్టీలో చేస్తుంటారు. ఎవరూ గుర్తు పట్టకుండా ముఖాన్ని మాస్కులతో..స్కాప్ లతో కవర్ చేసి సాధారణ జనాల్లో కలిసి ప్రయాణిస్తుంటారు. బాలీవుడ్ హీరోలు ఇలాంటి ఫీట్లు ఎక్కువగా చేస్తుంటారు. ఆ మధ్య రాంగోపాల్ వర్మ కూడా ఇలాగే ఎవరూ గుర్తుపట్టకుండా బైక్ పై మూసాపేట థియేటర్ కి సినిమాకెళ్లి వచ్చారు. ఆ సమయంలో ముసుగు గాలికి ఎగిరిపోవడంతో వర్మ అని గుర్తించి అతని వైపు పరుగులు తీయబోయారు. ఆ తర్వాత సాయి పల్లవి కూడా స్కాప్ ధరించి ఓ మాల్ లో సాధారణ ప్రేక్షకుడిలా సినిమా చూసొచ్చింది. అంతకు ముందు బాలీవుడ్ బిగ్ బీ అమితాబచ్చన్ కూడా గుర్తు పట్టకుండా ముంబై వీధుల్లో షికార్లు చేసిన సందర్భాలున్నాయి. అలాగే అమీర్ ఖాన్ కి కూడా ఇలాంటి ఆస్వాదన అంటే ఎంతో ఇష్టం.

## ఆ రామాయణానికి కూడా టెన్షనే?



ఆదిపురుష్ సినిమా విడుదలైనప్పటి నుంచి విమర్శలు వివాదాలు వస్తున్నాయి. శ్రీరాముడిగా ప్రభాస్ సీతగా కృతి సనన్ రావణుడిగా సైఫ్ అలీ ఖాన్ నటించారు. అయితే వీరి పాత్రల ఆహార్యం డైలాగులు విజువల్స్ వంటి పలు అంశాలపై నెటిజన్స్ ట్రోలింగ్ చేస్తున్న సంగతి తెలిసిందే. దర్శకుడు ఓం రౌత్ రామాయణాన్ని తనకు నచ్చినట్లు వక్రీకరించి తెరకెక్కించారని మండి పడుతున్నారు. ఇదిలా ఉంటే... ఈ సినిమా ప్రభావం వచ్చే రామాయణ సినిమాలపై పడే అవకాశం ఉంది. బాలీవుడ్ ఫిలిం మేకర్ నితేశ్ తివారీ రామాయణాన్ని తెరకెక్కించనున్నారని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఈయన సినిమాలో రాముడిగా రణబీర్ కపూర్ సీతగా అలియా భట్ ను అనుకున్నారు. అయితే ఇప్పటికే ఆది పురుష్ సినిమా తీవ్ర ట్రోలింగ్ కు గురవుతోంది. ఇప్పుడు మరో రామాయణంపై ఆ సినిమా ప్రభావం పడుతుందనే చెప్పవచ్చు. ఇదిలా ఉంటే రాముడిగా రణబీర్ కపూర్ అనర్హుడు అంటూ సోషల్ మీడియాలో హిందూ వాదులు పెడుతున్నారు. దానికి కారణం.. రణబీర్ కపూర్ ఓ ఇంటర్వ్యూలో తాను బీఫ్ తింటాను అని చెప్పడం... ఇలా బీఫ్ తినే వ్యక్తి రాముడి పాత్రలో నటించేందుకు అనర్హుడు అంటూ ట్రోల్ చేస్తున్నారు. మరోవైపు సీతగా అలీయా భట్ నటించొద్దని అంటున్నారు. దానికి కారణం ఇంతకు ముందు అలియా భట్... గంగూబాయి కతియావాడిలో వేశ్య పాత్ర పోషించింది. ఇలాంటి పాత్రలో నటించిన ఈమెకు సీతగా నటించే అర్హత లేదని హిందూ వాదులు వాపోతున్నారు. అయితే వారు నటులు.. ఏ పాత్రలోనైనా నటించే స్వేచ్ఛ వారికి ఉంటుందని కొంతమంది చెబుతున్నారు. అయితే ప్రాజెక్టు విషయానికి వస్తే... ఇందులో రాముడిగా రణ్ బీర్ సీతగా ఆలియా రావణుడిగా యష్ కన్ఫామ్ అంటున్నారు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మాత మధు మంతెనలతో కలిసి ఆయన ఈ ప్రాజెక్ట్ చేస్తున్నారు. డిసెంబర్ లో ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కబోతోందని సమాచారం. అయితే ఆదిపురుష్ ప్రభావం వచ్చే పౌరణిక సినిమాలపై పడనుందని అర్థం అవుతుంది. చూడాలి ఇక.

## తన క్రేజీ హిట్ డైరెక్టర్ తో మరోసారి అజిత్.?



కోలీవుడ్ స్టార్ హీరో థలా అజిత్ కుమార్ హీరోగా నటించిన రీసెంట్ చిత్రం తెగింపు తమిళ నాట భారీ హిట్ అయ్యిన సంగతి తెలిసిందే. మరి ఈ చిత్రం రిలీజ్ తర్వాత మళ్ళీ అజిత్ నెక్స్ట్ సినిమా అయితే ఇంకా స్టార్ట్ కాలేదు. ఇక అజిత్ లైనప్ పై అయితే లేటెస్ట్ గా మరో ఇంట్రెస్టింగ్ బజ్ ఇప్పుడు వినిపిస్తుంది. అజిత్ కెరీర్ లో వరుసగా పలు డిఫరెంట్ చిత్రాలతో భారీ హిట్స్ ఇచ్చిన దర్శకుడు శివ తో అయితే మరో చిత్రం చేసేందుకు అజిత్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా ఇప్పుడు రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇప్పటికే వీరి కాంబో నుంచి వీరమ్, విశ్వాసం, వివేకం సహా పలు భారీ హిట్స్ ఉన్నాయి. దీనితో మరోసారి ఈ సెన్సేషనల్ కాంబినేషన్ రిపీట్ అవుతుంది అంటే దీనిపై మరో స్థాయి అంచనాలు ఉంటాయని చెప్పొచ్చు.. ఇక ఈ ఇంట్రెస్టింగ్ కాంబినేషన్ పై అయితే అధికారిక క్లారిటీ ఇంకా రావాల్సి ఉంది.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989